# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 102 | ది. 22-7-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 102 | Date : 22-7-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |




# తల్లికి వందనం రెండు లక్షల మంది గురుకుల విద్యార్థులు 75 వేల మంది తల్లులకు సంబరాలు

-గిరిజన సంక్షేమ శాఖ మినిస్టర్ గుమ్మడి సంధ్యారాణి





**విస్సన్నపేట,జూలై 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పర్యవేక్షణలో విద్యాశాఖలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని గిరిజన సంక్షేమ శాఖ మినిస్టర్ గుమ్మడి సంధ్యారాణి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. కొండ పర్వ గిరిజన గురుకుల పాఠశాలలో ఆమె పర్యవేక్షించారు. కూటమి ప్రభుత్వ పాలనలో విజనరీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ముఖ్యమంత్రి బొమ్మలు లేకుండా పాఠ్యపుస్తకాలు పుస్తకాలు బ్యాగులు ఇతర మౌలిక వస్తువులు అందించడం జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు శీతాకాలంలో స్వెటర్లు అదనంగా దుప్పటిలు అందించనున్నామన్నారు. గ్రామీణ వాతావరణం ఒకవైపు కొండలు ఎటు చూసిన ఆకుపచ్చటి పంట పొలాలు తోటలు అహ్లాదకరమైన వాతావరణం విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే విధంగా అంతా అనుకూలంగా ఉంన్నదన్నారు. మరోవైపు పాఠశాల వాతావరణం చాలా బాగున్నదని భోజనశీ రుచులు బాగున్నాయని చెప్పారు. ఇతర అవసరాల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలలో రెండు లక్షల మంది విద్యార్థునులు చదువుకుంటున్నారని వారి తల్లులు 75 వేల మందికి తల్లికి వందనం కార్యక్రమం ద్వారా 13 వేల రూపాయలు వారి ఖాతాకు పడటంతో వారి కుటుంబాలలో సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. ఇదే కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. గురుకుల పాఠశాలకు ప్రధాన రహదారి నుండి సిసి రోడ్డు కొరకు సిఫారసు చేసినట్లు ఆయన చెప్పారు. భోజన సమయంలో విద్యార్థునులతో ఆయన ముచ్చడించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో పాటు మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి, డిప్యూటీ ఎంపీడీవో రామమోహన్, ఎస్ ఐ అర్జునరాజు, ఏవో ప్రసాద్, టిడిపి నాయకులు గరిమెళ్ళ లోకేశ్వరరావు, మురుగుల ప్రసాద్ వేమన ప్రభాకర్ వేమిరెడ్డిపల్లి గిరిజన నాయకులు కృష్ణ బాణావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## బీబీఎం విద్యార్థికి మానవతా హనుమాన్ జంక్షన్ రూ.10 వేల ఆర్థిక సహాయం



**హనుమాన్ జంక్షన్,జూలై 21 (వార్తాప్రభ) :** సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే మానవతా హనుమాన్ జంక్షన్ సేవా సంస్థ మరోసారి తన సేవాభావాన్ని చాటుకుంది. ఏలూరు రోడ్డులోని మానవతా కార్యాలయంలో మంగళవారం ఆరుగొలను గ్రామానికి చెందిన వీరం శ్రీనివాసరావు కుమారుడు వెంకట ధనుష్‌కు విద్యా సహాయంగా రూ.10,000 ఆర్థిక సహకారం అందజేశారు. వెంకట ధనుష్ ఏలూరులోని ఆదిత్య కళాశాలలో చివరి సంవత్సరం బీబీఎం చదువుతున్నాడు. అతని కళాశాల ఫీజుల నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని మానవతా హనుమాన్ జంక్షన్ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు, కార్యదర్శి గణేష్, ట్రెజరర్ వెంకటస్వామి, కృష్ణా జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్లు కొండలరావు, రామచంద్రరావు, రాజేశ్వరరావు, సుబ్బాచారి, కార్యవర్గ సభ్యులు నరసింహారావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి ఉన్నత విద్యను పూర్తి చేసి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.


## ముందస్తు బడ్జెట్ ఇస్తేనే 'మెగా పేరెంట్స్ డే' వంటలు చేస్తాం

-మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం



**గన్నవరం,జూలై 21 (వార్తాప్రభ) :** జూలై 24న మండలంలోని 55 పాఠశాలల్లో నిర్వహించనున్న 'మెగా పేరెంట్స్ డే' వేడుకలకు ముందస్తు బడ్జెట్ కేటాయిస్తేనే ప్రత్యేక వంటకాలు వండి పెడతామని మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం గన్నవరం మండల కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు స్థానిక మండల విద్యాశాఖ అధికారి-2, కమల కుమారికి సంఘం నాయకులు మంగళవారం ఒక వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల ప్రకారం విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక వంటకాలు సిద్ధం చేయాలంటే తమకు ముందుగానే నగదు చెల్లించాలని అలా చెల్లించకపోతే ఇంత భారీగా పెట్టుబడి పెట్టి వంటలు చేయలేమని దీనిని ప్రభుత్వం అధికారులు పునరాలోచన చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర ధరల వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" కనీస నిధులు ఇవ్వకుండా కార్మికులపై అదనపు భారం మోపడం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే ముందస్తు బడ్జెట్ విడుదల చేయాలని, లేనిపక్షంలో ఈ కార్యక్రమానికి వంటలు చేయడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు జి సమ్మక్క, కుమారి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## దివంగత వెలగపూడి సీతారామమ్మకు నివాళులర్పించిన యార్లగడ్డ సతీష్ బాబు



**గన్నవరం,జూలై 21 (వార్తాప్రభ) :** విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామానికి చెందిన వెలగపూడి సీతారామమ్మ తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సోదరులు యార్లగడ్డ సతీష్ బాబు వారి నివాసానికి చేరుకుని దివంగత సీతారామమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, దివంగత సీతారామమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఒక్కసారి ఆయన పరిచయం జీవితాంతం మరచిపోము

- తిరువూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసరావు నెక్కలపు (ఎన్టీవీ ప్రసాద్)




**విస్సన్నపేట,జూలై 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో ఉన్న పార్లమెంట్ సభ్యులలో పెమ్మసాని చంద్రశేఖర్ ఒకరు అని ఆయన ఒక్కసారి పరిచయం జీవితాంతం మరచిపోమని తిరువూరు నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు శ్రీనివాసరావు నెక్కలపు (ఎన్టీవీ ప్రసాద్) తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో మోదీ 3.0 మంత్రివర్గంలో గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రిగా ఉన్నారని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని( శివనాథ్) వలె మంచి మనసు గల వ్యక్తి అని చెప్పారు. తిరువూరు నియోజకవర్గం అంటే ఆయనకి మంచి అభిమానం అన్నారు. ఇదే కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవితో తిరువూరు నియోజకవర్గ ఎస్సీ యువతకు చేయూత ఇచ్చే విషయంలో ఆయన చర్చించారు.

## వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో డీఈఓ తనిఖీ

- పదో తరగతి విద్యార్థులను ఇప్పటి నుంచే పరీక్షలకు సిద్ధం చేయాలి: డివిజినల్ ఉప విద్యాశాఖ అధికారి కె. రవికుమార్






**హనుమాన్ జంక్షన్,జూలై 21 (వార్తాప్రభ) :** గుడివాడ డివిజినల్ ఉప విద్యాశాఖ అధికారి శ్రీ కె. రవికుమార్ మంగళవారం వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థుల బోధనా పటిమ, అభ్యాస సామర్థ్యాలను పరిశీలించి, పలు ప్రశ్నలు అడిగి వారి విద్యా స్థాయిని అంచనా వేశారు. వచ్చే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని, ఉపాధ్యాయులు ప్రతిరోజూ ప్రత్యేక కార్యాచరణతో బోధన నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, ఆహార నాణ్యత, పరిశుభ్రత, బియ్యం నిల్వలు, కోడిగుడ్ల నిల్వలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలిమెంటరీ విభాగాన్ని సందర్శించి విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరీక్షించడంతో పాటు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు తరగతి గది నిర్వహణ, బోధనలో పాటించాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పి. నిర్మల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందితో సమావేశమై విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు చేశారు.

## తిరువూరు బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు బెడ్ షీట్లు, దుప్పట్లు పంపిణీ

- ఆర్ఓ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు





**తిరువూరు,జూలై 21 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలోని బాలికల వసతి గృహానికి విచ్చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందజేసి ఆత్మీయంగా ఆహ్వానించిన విద్యార్థినులు, తమ వసతి గృహానికి వచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించి, వారి విద్యాభ్యాసం, వసతి గృహ సౌకర్యాలు, అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థినులకు ఎమ్మెల్యే బెడ్ షీట్లు, దుప్పట్లు, నెట్ ప్యాడ్లు పంపిణీ చేశారు. విద్యార్థినుల ఆరోగ్యం, పరిశుభ్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సామగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ తాగునీటి ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి, దాని పనితీరును పరిశీలించారు. విద్యార్థినులకు ఎల్లప్పుడూ స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వసతి గృహంలోని ఇతర మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించి, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను అభ్యసించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వసతి గృహాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పొలం పిలుస్తోంది - కోకిలంపాడు






**తిరువూరు,జూలై 21 (వార్తాప్రభ) :** కోకిలంపాడు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ రైతులందరూ ఖరీఫ్ 2026లో సాగుచేసిన అన్ని పంటలను తప్పనిసరిగా ఈ-పంట (డిజిటల్ క్రాప్ సర్వే) నందు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. రైతులు తాము సాగు చేసిన పంటల వివరాలు అనగా పంట పేరు, వెరైటీ, విత్తిన/నాటిన తేదీ తదితర వివరాలను రైతు సేవా కేంద్ర సిబ్బందికి తెలియజేసి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. పంట నమోదు వలన ప్రయోజనాలు 1. పంట ఉత్పత్తులను కనీస మద్దతు ధరకు అమ్ముకొనుటకు ఉపయోగపడుతుంది 2. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారం పొందుటకు ఈ -పంట నమోదు తప్పనిసరి 3. సున్నా వడ్డీ పంట రుణాల రాయితీ పొందుటకు 4. ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా ఎరువులు పొందుటకు 5. ఇతర ప్రభుత్వ పథకాలకు ప్రత్తికి పంటల బీమా చేయించుకొనుటకు ఆఖరు తేదీ 24.07.26 కావున ప్రత్తి వేసిన రైతులందరూ తప్పనిసరిగా ఎకరానికి 1900 రూపాయలు చెల్లించి గడువు పూర్తయ్యే లోగా పంటల బీమా పథకం నందు నమోదు చేయించుకోవాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాన్ని ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చడానికి పంటల బీమా తప్పనిసరి అని ఏవో తెలియచేశారు. రైతు సేవా కేంద్ర సిబ్బంది అందరూ పంటల బీమా మరియు ఈ పంట నమోదు ఉపయోగాలు, ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఏఈవో కావ్య సింధు, రైతు సేవా కేంద్ర సిబ్బంది శ్వేత, వెటర్నరీ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖర్లకు సంఘీభావం తెలిపిన వైసిపి పెద్దలు





**విస్సన్నపేట,జూలై 21 (వార్తాప్రభ) :** పిపిపి విధానంలో కొనుగోలు అమ్మకోవాల రిజిస్ట్రేషన్ లను ప్రైవేటీకరణ కు కేంద్ర ప్రభుత్వం 396 జీవోను ప్రకటన చేయడంతో పది రోజులు పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిరసన కార్యక్రమంలో భాగంగా దస్తావేజు లేఖరులు చేపట్టారు. వారికి మద్దతుగా వైసిపి నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఏపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖ సేవలను పబ్లిక్కు ప్రైవేటు పార్ట్నర్ షిప్పు విధానంలో ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం విచారకరమని ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ సిరసాని ప్రకాష్, మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, ఎంపీపీ గద్దల మల్లయ్య,పట్టణ వైసిపి అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు అన్నారు. వైసీపీ పార్టీ తరఫున వారి పెన్ డౌన్ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలియజేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ప్రభుత్వ పరిధిలోనే ఉండాలని దస్తావేజు లేఖరుల ఉపాధికి భరోసా ఇవ్వాలని ఫీజులు పెంచకుండా సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడవలసిన అవసరం ఉన్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ అధ్యక్షులు పైలా సతీష్ పాల్గొన్నారు.

## మహిళలపై దాడులను నిరసిస్తూ వైసీపీ మహిళా విభాగం ధర్నా



**కాకినాడ,జూలై 21 (వార్తాప్రభ) :**రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడలో నిరసన ధర్నా నిర్వహించారు. నగరంలోని ఇంద్రపాలెం సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సుమారు 40 మంది జిల్లా మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ధర్నాలో పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మహిళలపై దాడులు, హత్యలు, హత్యాచారాలు పెరుగుతున్నాయని మహిళా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు, బద్వేలు సంఘటనలే ఇందుకు నిదర్శనమని, ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్య వైఖరి వల్లే అధికార పార్టీ నాయకులు ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధమైన పాలన పక్కనపడి "రెడ్ బుక్" రాజ్యాంగ పాలన సాగుతోందని, పోలీసు యంత్రాంగం కూడా అధికార పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తోందని విమర్శించారు. ప్రజలందరూ ఈ పరిణామాలను గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాళ్లు మాజీ కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి(కుమార్) జమ్మలమడక నాగమణి, విజయలక్ష్మితో పాటు పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగి బండి నడిపితే శిక్ష తప్పదు

**మచిలీపట్నం,జూలై 21 (వార్తాప్రభ) :** పట్టణ పరిధిలో తాగి బండి నడిపిన ఆరుగురికి జరిమానాలు విధించారు. ఇందులో ఒక వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష కూడా పడింది. చిలకలపూడి ఆర్ పేట మచిలీపట్నం పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆరుగురు వ్యక్తులు తాగి బండి నడిపినట్లుగా నిర్ధారణ జరిగింది. పోలీసులు వీరిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు మంగళవారం హాజరు పరిచారు. న్యాయమూర్తి భూపతిన శ్రీనివాస్ విచారణ జరిపారు. చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక వ్యక్తికి ఐదు రోజుల సాధారణ జై శిక్ష విధించారు. ఆర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నలుగురు వ్యక్తులకు 10 వేల రూపాయలు జరిమానా మచిలీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక వ్యక్తికి ?10 వేలు జరిమానా విధించారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



**విస్సన్నపేట,జూలై 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర తెల్లదేవరపల్లి గ్రామంలలో వ్యవసాయ శాఖ అధికారిణి రాజ్యలక్ష్మి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు.


## మండలి వెంకట కృష్ణారావు జయంతి అధికారికంగా ఉత్తర్వుల పట్ల హర్షం

-చంద్రబాబు, పవన్ కళ్యాణ్, కృష్ణారావు చిత్రపటాలకు పాలాభిషేకం



**కోడూరు, జూలై 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలు ఇకనుంచి ప్రతి ఏటా ఆగస్టు 4వ తేదీ అధికారికంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా కోడూరు ప్రధాన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జాతీయ పురస్కారానికి గద్వాల సోమన్న ఎంపిక



**కర్నూలు,జూలై 21 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్నను "ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జాతీయ పురస్కారం వరించింది. ప్రతి ఏటా విద్యాప్రదాత,విశ్రాంత అధ్యాపకులు స్వర్గీయ శ్రీ ముప్పవరపు వెంకటేశ్వరావు, స్వర్గీయ శ్రీమతి ముప్పవరపు ఆదిలక్ష్మి తల్లిదండ్రుల పేరిట యం. వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుమారుడు ఆ సంస్థ చైర్మన్ శ్రీ యం.లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి శ్రీమతి యం. విజయ లక్ష్మి దంపతులు గద్వాల సోమన్నను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.అచిర కాల వ్యవధిలో శతాధిక పుస్తకాలు(106) వ్రాసి ముద్రించిన విషయం అందరికీ విదితమే.బాలసాహిత్యంలో "బాల గేయ బ్రహ్మ" గద్వాల సోమన్న అవిరళ కృషికిగానూ ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు యం. వి. రావు ఫౌండేషన్ అధినేత ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, పురస్కార గ్రహీత ఓ ప్రకటనలో తెలిపారు.ఆగస్టు 2,2026న ఈ పురస్కారం నెల్లూరులో అందజేస్తారు.ప్రతిష్టాత్మకమైన పురస్కారానికి ఎన్నికైన గద్వాల సోమన్నను తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు అభినందించారు.






# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 102 | ది. 22-7-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 102 | Date : 22-7-2026 | Wednesday | Pages : 8 | Rs.1/-


## రేపు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

- భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ప్రధానిని ఆహ్వానించనున్న సీఎం
- హోంమంత్రితో పాటు పలువురు కేంద్రమంత్రులను కలవనున్న ముఖ్యమంత్రి



**అమరావతి,జూలై 21 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులను సీఎం చంద్రబాబు కలవనున్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మితమైన అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం ఆగస్టు 1వ తేదీన ప్రారంభంకానుంది. దీన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని ఆహ్వానించనున్నారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా సీఎం చంద్రబాబు కలవనున్నారు. అదే విధంగా కేంద్రమంత్రులు పియూష్ గోయల్, మనోహర్ లాల్ ఖట్టర్, సీఆర్ పాటిల్‌ను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసే అవకాశం ఉంది. సీఎం చంద్రబాబు బుధవారం ఉదయం 07.30 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 10.00 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. ప్రధానమంత్రి, కేంద్రమంత్రులను కలిసిన అనంతరం రేపు ఢిల్లీలోనే ముఖ్యమంత్రి బస చేస్తారు. ఢిల్లీలో కార్యక్రమాలను ముగించుకుని గురువారం ఉదయం 10.20 గంటలకు రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారు.

## ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు నాంది

- ఏపీ ఈడీబీతో యూఏఈ అవగాహనా ఒప్పందం
- ఫుడ్ ప్రాసెసింగ్ లో యూఏఈ పెట్టుబడులకు మార్గం సుగమం
- వాణిజ్యం, ఎగుమతులు, పెట్టుబడులకు యూఏఈ క్లస్టర్ సహకారం
- తొలి పెట్టుబడిగా చిత్తూరులో యూఏఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్
- రూ.100 కోట్లతో పెట్టుబడితో ముందుకు వచ్చిన ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్
- సీఎం చంద్రబాబు, యూఏఈ మంత్రి అబ్దుల్లాబిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఓయూ



**అమరావతి,జూలై 21 (వార్తాప్రభ) :** ఈ ఏడాది దావోస్ లోని ప్రపంచ ఆర్థిక సదస్సులో కుదుర్చుకున్న మరో ఒప్పందం ఇవాళ సాకారమైంది. యూఏఈ ఫుడ్ క్లస్టర్ ద్వారా ఏపీలోని ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎగుమతులు, వాణిజ్యం, పెట్టుబడులను పెట్టేలా ఏపీ ఈడీబీ-యూఏఈకి చెందిన ఫుడ్ క్లస్టర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈమేరకు రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు, యూఏఈ ఆర్థిక, పర్యాటక విభాగం మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ద్వారా పెద్ద ఎత్తున ఉద్యాన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతులు, విదేశీ వాణిజ్యం సహా యూఏఈకి చెందిన సంస్థలు పెట్టుబడులు పెట్టేలా ఈ ఒప్పందం కుదిరింది. ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుపై ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబుతో యూఏఈ ప్రతినిధుల బృందం చర్చలు జరిపింది. ఈ ఏడాది జనవరిలో దావోస్ పర్యటనలో ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించి యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆహారశుద్ధి రంగంలో ఏపీలో వ్యాల్యూ చైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం-యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటు చేస్తూ ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. మామిడి, అరటి, కోకో లాంటి వివిధ ఉద్యాన ఉత్పత్తులకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, విలువ జోడించిన ఉత్పత్తుల ఎగుమతులు, వాణిజ్యం లాంటి అంశాల్లో ఈ ఎంఓయూ సహకరించనుంది. ఈ ఒప్పందంలో తొలి అడుగుగా యూఏఈకి చెందిన ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఏపీలోని చిత్తూరులో రూ.100 కోట్లను పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకు వచ్చింది. చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్న ఈ సంస్థ ప్రపంచ శ్రేణి ఉత్పత్తులను తయారు చేయనుంది. దుబాయ్, యూఏఈ కేంద్రంగా పనిచేస్తున్న ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ దాదాపు 25 దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఏపీలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నుంచి కూడా అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను ఎగుమతి చేయనుంది.

**క్వాంటం స్పీడ్ తో అవకాశాలు అందుకోండి..** దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనపరిచిన యూఏఈ ఆరు నెలల్లోగా వాటిని సాకారం చేసే దిశగా ముందుకు వచ్చిందని సీఎం చంద్రబాబు అన్నారు. యూఏఈ ఫుడ్ క్లస్టర్ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎగుమతులు, వాణిజ్యం, పెట్టుబడులకు ఏపీ వేదిక కావటం సంతోషదాయకమని సీఎం వ్యాఖ్యానించారు. ఉద్యాన, ఆక్వా, ఐటీ రంగాల్లో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని వైవిధ్యమైన వాతావరణ పరిస్థితుల కారణంగా ఏడాది పొడవునా వివిధ రకాల ఉద్యాన ఉత్పత్తులు సాగు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర స్థూల ఆదాయంలో 30 శాతం మేర ఉద్యాన, వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా వస్తోందని చెప్పారు. రూ. 1 లక్ష కోట్ల ప్రభుత్వం, ప్రైవేటు పెట్టుబడితో రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తున్నామని తెలిపారు. రిలయన్స్ సంస్థ భాగస్వామ్యంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్-ఖూనాను కూడా ఏర్పాటు చేయనున్నట్టు సీఎం వివరించారు. 200కు పైగా ఉద్యాన క్లస్టర్లతో ఆక్వా మిర్చి, పామాయిల్, కోకో, కాఫీ తదితర పంటల్లో ఏపీ ఎగుమతులు చేస్తోందని సీఎం యూఏఈ ప్రతినిధి బృందానికి వివరించారు. కృష్ణా-గోదావరి డెల్టాలో నిరంతర నీటి సరఫరా కారణంగా వ్యవసాయ ఉత్పత్తి సాధించగలుగుతున్నామని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీకి ఓ విధానంగా మారిపోయిందని తెలిపారు. ప్రగతిశీల విధానాల వల్ల దేశంలోని పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయన్నారు.

## 7.30 గంటల నాన్ స్టాప్ పట్టాభిషేకం

- ఉదయం నుంచి సాయంత్రం వరకు నిలబడే ఇళ్ల పట్టాల పంపిణీ
- తొలిరోజు 1331మందికి శాశ్వతపట్టాలు అందించిన మంత్రి లోకేష్
- తండ్రికి మించిన ఓపిక తనయుడికి అంటూ ప్రజల ప్రశంసలు



**మంగళగిరి,జూలై 21 (వార్తాప్రభ) :** నాన్ స్టాప్ పట్టాభిషేకానికి సీకే కన్వెన్షన్ సెంటర్ వేదిక అయింది. దాదాపు 7.30 గంటల పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు అడుగు తీసి అడుగు మార్చకుండా నిలబడే ఉన్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని 1331మంది లబ్ధిదారులకు మన ఇల్లు -- మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మంత్రి లోకేష్ తొలిరోజు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సుమారు ఏడున్నర గంటలపాటు ప్రతి లబ్ధిదారుడ్ని ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి లోకేష్ పట్టాలను అందజేశారు. ప్రతి ఒక్కరికీ పట్టా పత్రంతోపాటు నూతన వస్త్రాలను బహూకరించారు. ఓపిక, పట్టుదల విషయంలో యువనేత లోకేష్ తండ్రిని మించి పోయారని నాయకులు కొనియాడారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటుపరం సరికాదు

- జివో నెం 396 ఉపసంహరించుకోవాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



**విజయవాడ, జూలై 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటుపరం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ యోచన సరైందికాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అభిప్రాయపడ్డారు. తక్షణమే జివో నెం: 396ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ ఈ మేరకు ఈశ్వరయ్య నేడొక ప్రకటన లో డిమాండ్ విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 296 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఈ కార్యాలయాలు ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ పర్యవేక్షణలో ఉంటాయి. ఏపీలోని 296 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు సేవలందిస్తూ, రాష్ట్రంలోని లక్షలాదిమంది డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండార్స్, కంప్యూటర్ ఆపరేటర్ లు పనిచేస్తున్నారు. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో దస్తావేజు లేఖరులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె బాటపట్టారు. ప్రభుత్వ విధానాలకు, రిజిస్ట్రేషన్ సేవల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వారు నిరసనలకు సిద్ధమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పీపీపీ విధానంలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖరులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టి,ఈనెల 20 తేదీ నుంచి 31 వరకూ పూర్తిగా పెన్‌డౌన్ చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు ప్రభుత్వ విభాగాలను ప్రైవేటుకు అప్పగించే పావులు కదిపిన కూటమి ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ఆధునీకరణ, పిపిపి పేరుతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సైతం ప్రైవేటీకరించడం తగదు. దీనిపై ముఖ్యమంత్రి వివరణ అసంతృప్తిగా ఉన్నది. ఆస్తుల విలువ పెరిగిన దృష్ట్యా రాష్ట్రంలోని పలుచోట్ల భూకుంబకోణాలు వెలుగుచూస్తున్నాయి. ప్రభుత్వ ఆధీనంలోనే పలు లోపాలు వెలుగుచూసినప్పుడు ప్రైవేటుకు అప్పగిస్తే అవినీతి, అక్రమాలు మరింత పెరిగి, పరిస్థితి దయనీయంగా ఉంటుందనడంలో సందేహం లేదు. కోట్లాది రూపాయల స్థిరాస్తి రిజిస్ట్రేషన్లను ఆధార్, పాస్‌పోర్టు సేవలతో రిజిస్ట్రేషన్లను పోల్చడం సరైనదికాదు. పాస్ పోర్ట్ కార్యాలయాలలో సంబంధిత పత్రాల వెరిఫికేషన్ మాత్రమే చేస్తారు. కానీ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో డాక్యుమెంట్స్ రూపకల్పన, భూ యాజమాన్య హక్కులు, ఆస్తుల బదిలీలకు సంబంధించిన కార్యక్రమం జరుగుతుంది. ఇంతటి కీలకమైన ప్రక్రియ ప్రభుత్వ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలి. దీనిని ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పెట్టడం సరికాదనీ ఈశ్వరయ్య తెలిపారు. రాష్ట్రంలో స్థిరాస్తులు, భూముల విలువలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో కీలకమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రైవేటు శక్తులకు అప్పగించడం దుర్మార్గం. రాష్ట్రంలో రానురానూ భూ వివాదాలు పెట్రేగిపోతున్నాయనీ, ఇందుకు కొందరు రాజకీయ నేతలు, అధికారులు ఆస్కారమిస్తున్నారన్నారు. 22ఏ భూముల సమస్యలు, అడ్డగోలు మ్యూటేషన్లు, డి పట్టా భూములను ఫ్రీహోల్డ్ చేయడం వంటి పలు సమస్యలు, కబ్జాల వంటి వివాదాలు విపరీతమవుతున్నాయన్నారు.. పిపిపి విధానంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆస్కారమిస్తే అవి కేవలం లాభాపేక్ష కోసమే పనిచేస్తాయి. ప్రభుత్వ అజమాయిషీ కొరవడుతుందనీ ఆ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ ప్రతిపాదనను విరమించుకుని ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచాలని; జివో నెం 396ను వెంటనే ఉపసంహరించుకోవాలని; పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, లోపాల నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిర్దిష్ట చర్యలు చేపట్టాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఒక కార్పోరేట్ కంపెనీ కడుపు నింపటానికి, లక్ష మంది దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండార్స్, కంప్యూటర్ ఆపరేటర్ ల, వారి కుటుంబాల కడుపు కొట్టడం సరికాదనీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు.

## పని లేదు.. సగం జీతమే ఇవ్వండి: ఐఏఎస్ లేఖ



**లక్నో, జూలై 21 (వార్తాప్రభ) :** నేటి పాలనా వ్యవస్థలో లంచగొండితనం, బాధ్యతారాహిత్యం వంటి వార్తలే తరచూ వినిపిస్తున్న తరుణంలో, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. "నాకు రోజుకు కేవలం నాలుగు గంటల పనే ఉంటోంది.. అందుకే నా జీతంలో సగం కోత విధించండి" అని కోరుతూ ఆయన రాసిన లేఖ ఇప్పుడు పరిపాలనా వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఒక ఉన్నతాధికారి హోదాలో ఉండి కూడా, సరైన పనిలేకుండా పూర్తి జీతం తీసుకోవడం తన మనస్సాక్షికి విరుద్ధమని ఆయన స్పష్టం చేయడం విశేషం.

**ఎవరీ రింకూ సింగ్ రాహీ? ఏంటా లేఖ కథ?..** యూపీకి చెందిన ఐఏఎస్ అధికారి రింకూ సింగ్ రాహీ విచారణాధికారులు, సిబ్బంది శాఖ ముఖ్య కార్యదర్శికి ఒక వినూత్న విజ్ఞప్తితో లేఖ రాశారు. తనకు ఇతర అధికారులతో సమానంగా తగిన బాధ్యతలు అప్పగించాలని, ఒకవేళ రాష్ట్ర పరిపాలనా వ్యవస్థకు తాను తగినవాడిని కానని భావిస్తే నిబంధనల ప్రకారం వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ప్రజాధనాన్ని ఊరకే జీతంగా తీసుకోవడానికి ఇష్టపడని ఆయన, తనకు అప్పగించిన పనులకు తగ్గట్టుగా సగం జీతం మాత్రమే చెల్లించాలని లేఖలో పేర్కోవడం ఆయన నిజాయితీకి అద్దం పడుతోంది.

**అక్రమాలపై తిరుగుబాటే అసలు కారణమా?..** అయితే ఈ లేఖ వెనుక కేవలం పని ఒత్తిడి లేకపోవడమే కాదు, పరిపాలనలో జరుగుతున్న తీవ్ర లోపాలు కూడా ఉన్నాయని తెలుస్తోంది. పాలనలో పారదర్శకత కోసం క్షేత్రస్థాయి సిబ్బంది హాజరు, ఉపాధి హామీ పనుల వివరాలు, ప్రభుత్వ భూమి ఆక్రమణల జాబితాను బహిర్గతం చేయాలని ఆయన చేసిన విజ్ఞప్తులను యంత్రాంగం పూర్తిగా పక్కనపెట్టింది. భూకబ్జాలు, అక్రమ మైనింగ్ వంటి సున్నితమైన అంశాలపై విచారణ జరుపుతున్నప్పుడు ఆయనపై అనేక వైపుల నుంచి ఒత్తిళ్లు వచ్చాయని, ప్రజా ఫిర్యాదులను సరిగ్గా పరిష్కరించకుండా మసిపూసి మారేడుకాయ చేసేలా నివేదికలు ఇవ్వాలని బలవంతం చేశారని ఆయన ఆరోపించారు.

**వ్యవస్థను ప్రశ్నిస్తున్న ఒక ఐఏఎస్ వేదన..** గతంలో కూడా అనేక ప్రభుత్వ అక్రమాలను వెలికితీసి, ఎన్నో బెదిరింపులను ఎదుర్కొన్న చరిత్ర రింకూ సింగ్ రాహీకి ఉంది. నిజాయితీగా పని చేయాలనుకునే అధికారులకు వ్యవస్థ నుంచి మద్దతు లభించకపోవడం, మరోవైపు ప్రజా సమస్యలను పక్కనపెట్టాలని ఒత్తిడి చేయడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఒక ఉన్నతాధికారే స్వయంగా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ, తన జీతాన్ని తగ్గించుకుంటానని లేఖ రాయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా ఐఏఎస్ అధికారుల పనితీరు, రాజకీయ ఒత్తిళ్లపై కొత్త చర్చకు తెరలేపింది.


## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి

- స్టాఫ్ కౌన్సిల్‌లో ఉద్యోగుల గళాన్ని బలంగా వినిపిస్తాం
- ఎన్‌జీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్



**విజయవాడ,జూలై 21 (వార్తాప్రభ) :** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్త శుద్ధి తో కృషి చేస్తానని మంత్రుల బృందం సమక్షం లో జరిగే స్టాఫ్ కాన్సిల్ సమావేశం లో సంఘ గళం గట్టిగా వినిపించి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ తెలిపారు. వ్యక్తిగత పనుల నిమిత్తం అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్‌ను మంగళవారం విజయవాడలోని ఎన్‌జీవో హోమ్‌లో జిల్లా, నగర, రాష్ట్ర స్థాయి ఎన్‌జీవో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ, ఉద్యోగులు తనపై చూపుతున్న ఆదరణ, విశ్వాసం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. "ఉద్యోగుల సంక్షేమమే సంఘం లక్ష్యం. ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో ఏపీ ఎన్‌జీవో సంఘం ఎప్పటికీ రాజీ పడదు. ప్రతి సమస్యకు పరిష్కారం లభించే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం మంత్రుల బృందంతో నిర్వహించనున్న స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. "స్టాఫ్ కౌన్సిల్‌లో ఉద్యోగుల గళాన్ని బలంగా వినిపిస్తాం. పెండింగ్ సమస్యల పరిష్కారం, సేవా ప్రయోజనాల పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమమే మా ప్రాధాన్యత" అని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల ఐక్యతే విజయానికి మూలమని పేర్కొన్న ఆయన, "ఉద్యోగులందరూ సంఘం వెంటే ఉంటే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుంది. ఐక్యతతో ముందుకు సాగితే ఉద్యోగుల హక్కులను మరింత సమర్థవంతంగా సాధించగలం" అని పిలుపునిచ్చారు. విద్యాసాగర్‌ను కలిసిన వారిలో ఏపీ ఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు డి. సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి పి. రమేష్, కార్యవర్గ సభ్యులు వి.వి. ప్రసాద్, బి. సతీష్ కుమార్, బి.వి. రమణ, ఎం. రాజుబాబు, రామకృష్ణ, విశ్వనాథ్, దిలీప్, మధుసూదన రావు, కె. శివలీల, ఎం.శ్రీనివాస్ నగర శాఖ అధ్యక్షుడు సి.వి.ఆర్. ప్రసాద్, కార్యదర్శి ఎస్.కె. నజీరుద్దీన్, కార్యవర్గ సభ్యులు డి ఎస్ ఎన్ శ్రీనివాస్, పి.రాజశేఖర్, కె శివశంకర్ జి అనిల్ కుమార్.బి.విజయశ్రీ టి వి సాగర్ ఎస్ కె కాసిం సాహెబ్ వి.దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## 2021 నాటికే పూర్తి కావాల్సిన పోలవరాన్ని వైసీపీ నాశనం చేసింది: నిమ్మల రామానాయుడు



**అమరావతి,జూలై 21 (వార్తాప్రభ) :** 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని... కానీ గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలన వల్ల ప్రాజెక్టు తీవ్రంగా నష్టపోయిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు గాడిన పడుతున్నాయని పేర్కొన్నారు. సచివాలయంలో జలవనరుల శాఖపై ఈరోజు ఆయన శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టులు, వాటి తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు వెల్లడించారు. 2014-19 మధ్యకాలంలో పోలవరం పనులు వేగంగా జరిగి 72 శాతం మేర పూర్తయ్యాయని, అయితే జగన్ 'ఒక్క ఛాన్స్' అంటూ వచ్చి రివర్స్ టెండరింగ్ పేరుతో తీవ్ర నష్టం చేశారని విమర్శించారు. కాంట్రాక్టు ఏజెన్సీలను రద్దు చేయవద్దని ఎంతమంది హెచ్చరించినా వినకుండా, 17 నెలల పాటు పనులను నిలిపివేశారని మండిపడ్డారు. దీని ఫలితంగానే 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రమ్‌వాల్ పూర్తిగా దెబ్బతిన్నదని నిపుణులు స్పష్టం చేశారని తెలిపారు. ఆఖరికి పోలవరం నిర్వాసితులను కూడా గత ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు.ధ్వంసమైన జలవనరుల రంగాన్ని పునర్నిర్మించి పూర్వ స్థితికి తీసుకువస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 36 ప్రధాన ప్రాజెక్టులను ఏ స్థాయిలో పూర్తి చేస్తామనే దానిపై స్పష్టమైన కార్యాచరణను వివరించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు తాగు, సాగు నీటిని సరఫరా చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

# సంపాదకీయం

## ఇటు కాక్రోచ్ లు.. అటు రైతుల ఎంట్రీ..
## ఢిల్లీలో మళ్లీ మంటపుట్టింది..

దేశ రాజధాని ఢిల్లీ మరోసారి ఆందోళనలు, నిరసనలకు వేదికగా మారుతోంది. నీట్ పరీక్ష అవకతవకలపై విద్యార్థుల 'చలో పార్లమెంట్' పిలుపు, లడఖ్ పర్యావరణ కార్యకర్త సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్షలతో ఇప్పటికే హోరెత్తిన ఢిల్లీ వీధులు.. ఇప్పుడు రైతుల రాకతో మరింత వేడెక్కాయి. ఒకవైపు విద్యార్థులు, కార్యకర్తల లొల్లి ముగియకముందే.. మరోవైపు రైతులు మళ్లీ ఉద్యమ బాట పట్టడంతో రాజధానిలో రాజకీయ వేడి పరాకాష్టకు చేరింది. రైతుల ఆగ్రహానికి అసలు కారణం ఏంటి?ఇప్పుడు రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా తక్కువ ధరలకు, సబ్సిడీతో కూడిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను భారత మార్కెట్‌లోకి అనుమతించే అవకాశాలున్నాయని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనివల్ల దేశీయంగా ఉన్న చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయని.. స్థానిక మార్కెట్లు తీవ్రంగా నష్టపోతాయని వారు వాదిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఢిల్లీలోని కిసాన్ ఘాట్ వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టేందుకు వివిధ రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. శంభు బార్డర్ వద్ద ఉద్రిక్తత ఈ పిలుపుతో పంజాబ్, హర్యానా ప్రాంతాల నుంచి వేలాది మంది రైతులు ఢిల్లీ వైపు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా పంజాబ్-హర్యానా సరిహద్దులోని శంభు బార్డర్ వద్ద భారీ సంఖ్యలో రైతులు ప్లాట్‌ఫారమ్‌లకు చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రైతులు ఢిల్లీకి చేరుకోకుండా అడ్డుకునేందుకు పోలీసులు సరిహద్దుల్లో భారీగా బ్యారికేడ్లు, కంటైనర్లు ఏర్పాటు చేశారు. సరిహద్దు గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. దీంతో సరిహద్దుల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. నాటి 2020--21 రైతు ఉద్యమాన్ని మళ్లీ గుర్తుచేస్తున్నాయి. అప్పట్లో కేంద్రం తీసుకొచ్చిన మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా పంజాబ్, హర్యానా రైతులు దాదాపు ఏడాది పాటు ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక నిరసనలు చేపట్టారు. ఆ సమయంలో గణతంత్ర దినోత్సవం నాడు ఎర్రకోట వద్ద జరిగిన హింసాత్మక ఘటనలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. సుదీర్ఘ పోరాటం తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. తమ పోరాటం పూర్తిగా దేశీయ వ్యవసాయ రంగాన్ని.. రైతుల భవిష్యత్తును కాపాడుకోవడానికేనని, ప్రభుత్వం అమెరికా ఉత్పత్తుల దిగుమతిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. శాంతిభద్రతలకు భంగం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు. అయితే ఈ ఆందోళనల వెనుక కొన్ని విదేశీ శక్తులు లేదా స్వార్థ ప్రయోజన వర్గాల ప్రమేయం ఉందేమోనన్న కోణంలో కూడా విచారిస్తున్నట్లు సమాచారం. మొత్తానికి వరుస నిరసనలతో ఢిల్లీ సరిహద్దులు మళ్లీ రగిలిపోతున్నాయి. మరి ఈసారి కేంద్ర ప్రభుత్వం రైతులతో చర్చలు జరిపి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుతుందో లేక ఈ ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చుతుందో వేచి చూడాల్సిందే..

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ పత్రాలు అందజేత




**విజయవాడ పశ్చిమ జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్. ఓ. సి ) లను జారీ చేస్తున్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలు పచ్చవ మల్లికార్జునరావు, బెన్నా భక్తుల సోమేశ్వరరావు ,కూటమి నేతలతో కలిసి భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో బాధితులకు ఎల్ ఓ సీ పత్రాలను అందజేశారు...45 వ డివిజన్ విద్యాధరపురానికి చెందిన కొయ్య పద్మ (46) థైరాయిడ్ తో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 2 లక్షల 15 వేల ఎల్ ఓ సీ ను అందజేశారు.. 49 వ డివిజన్ కు చెందిన మరుపిళ్ల సోంబాబు (60)ప్రోస్టేట్ వ్యాధితో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 3 లక్షల 52 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు..50 వ డివిజన్ కు చెందిన కొయ్యని రమ్యదుర్గ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 2 లక్షల 51 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు.. అదేవిధంగా 55 వ డివిజన్ వించి పేటకు చెందిన పటాన్ సుభాని ఖాన్ హృద్రోగం తో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 3 లక్షల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు .. కూటమి నేతలు యర్రంశెట్టి విశ్వేశ్వరరావు, గడ్డీపాటి కిరణ్ పాల్గొన్నారు..

## విద్యార్థి, యువజనులపై దాడిని అప్రజాస్వామికం
### సిఐటియు కార్యదర్శి యం మహేష్



**ఇబ్రహీంపట్నం, జులై 21(వార్తా ప్రభ ప్రతినిధి):** నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన అత్యంత తీవ్రమైన ఘటన దీనిని నిరసిస్తూ ప్రముఖ పర్యావరణ వేత్త , రామన్ మెగాసే అవార్డు గ్రహీత సామాజికవేత్త సోను వాంగ్ చుక్ తలపెట్టిన 20 రోజుల ఆమరణ నిరాహార దీక్ష కేంద్ర బిజెపి ప్రభుత్వం భగ్నం చేసి , పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాల్సిన జాతీయ స్థాయి పరీక్షలో జరిగిన ఈ అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపకుండా, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ , బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకుండా ఈ అంశంపై న్యాయం కోరుతూ పార్లమెంట్ ముట్టడికి వెళ్లిన విద్యార్థులు, యువజనులు మరియు ప్రజాస్వామ్యవాదులపై పోలీసులు బలప్రయోగం చేయడం అత్యంత దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. ఆ హక్కును అణచివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం.విద్యార్థుల భవిష్యత్తును రక్షించాల్సిన ప్రభుత్వాలు, వారి సమస్యలను వినకుండా నిరసనలను అణచివేయడం సరైన విధానం కాదు.నిరసన తెలిపిన విద్యార్థులు, యువజనులపై నమోదైన కేసులను ఉపసంహరించుకుని, పోలీసుల దాడిపై స్వతంత్ర విచారణ జరిపించాలి.ఈ కార్యక్రమంలో కొండపల్లి ఐడిఏ కార్మికులు సిఐటియు నాయకులు గోపి కృష్ణ, సూరిబాబు, దుర్గా రావు, నరసింహ రావు, హరి ప్రసాద్, శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం, నగర సౌందర్యం పెంపొందించే విధంగా చర్యలు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ జులై 21 : (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల ఆరోగ్యం, నగర సౌందర్యం పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం నగరంలోని మహాత్మా గాంధీ రోడ్, బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్, కనకదుర్గ వారధి పరిసర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పచ్చదనం పెంపుపై ప్రత్యేకంగా దృష్టి సారించారించాలని, ప్రధాన రహదారులు, ఫ్లైఓవర్ల పరిసరాల్లో సాధ్యమైనంత మేరకు మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. అధిక వాహన రద్దీ కారణంగా ఈ ప్రాంతాల్లో వాయు కాలుష్యం, ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని, మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు నగర వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చవచ్చని పేర్కొన్నారు. పచ్చదనం పెరగడం వల్ల నగర సౌందర్యం మెరుగుపడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో దోహదపడుతుందని అన్నారు.నగర పరిశుభ్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఫ్లైఓవర్లపై వర్షపు నీరు సజావుగా వెళ్లేందుకు ఏర్పాటు చేసిన డ్రైనేజీ జాలీలు, వాటర్ ఇన్‌లెట్లు దుమ్ము, మట్టి, చెత్తతో మూసుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు.పారిశుద్ధ్య సిబ్బంది నిర్వహిస్తున్న పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు కనిపిస్తే వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కమిషనర్ ఆదేశించారు. నగర ప్రధాన రహదారులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.తదుపరి కృష్ణలంకలోని ఏపీఎస్ఆర్‌యం పాఠశాల సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహార నాణ్యతను ఎల్లప్పుడూ అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. త్రాగునీటి సరఫరా, వంటకు వినియోగించే నీటి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. క్యాంటీన్‌ను ప్రతిరోజూ నిర్ణీత సమయానికి ప్రారంభించి, లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి

- "క్యాచ్ ది రైన్--2026"లో ప్రజలంతా భాగస్వాములు కావాలి
- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్షపు నీటిని ప్రతి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పరిరక్షించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం శాఖాధిపతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అన్నారు.కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, జలశక్తి మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "క్యాచ్ ది రైన్--2026" కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగర ప్రజలు చురుకుగా పాల్గొని వర్షపు నీటి సంరక్షణకు తోడ్పడాలని, ఈ కార్యక్రమం వర్షపు నీటి సంగ్రహణ, భూగర్భ జలాల పెంపు, చెరువులు, కుంటలు, కాలువల పునరుద్ధరణతో పాటు నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించాలని శాఖధిపతులను ఆదేశించారు. ప్రతి ఇంటిలో, అపార్ట్‌మెంట్‌లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో మరియు వాణిజ్య సముదాయాల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. వర్షపు నీటిని కాలువల్లోకి వదిలేయకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుతుందని, భవిష్యత్ తరాలకు తాగునీటి భద్రత కల్పించవచ్చని పేర్కొన్నారు.విజయవాడ నగరంలో వర్షపు నీటి సంరక్షణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు, జల్ సంవాద్ అనే పేరు తో సమావేశాలు, ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. నగరంలోని నీటి వనరుల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంగ్రహణకు సంబంధించిన ఉత్తమ కార్యక్రమాలను ప్రజలకు పరిచయం చేస్తూ ఈ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# మర్యాద పూర్వక కలయిక



**విజయవాడ పశ్చిమ జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ పి.టి.డి (ఆర్టీసీ ) బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ శేషగిరిరావు ఆధ్వర్యంలో ఏపీఎస్ ఆర్టీసీ విద్యాధరపురం సెంట్రల్ హాస్పిటల్ నూతన చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సి.ఎం.ఓ) గా బాధ్యత స్వీకరించిన డాక్టర్ ఆర్.శ్రీకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి మొక్క శాలువ తో సత్కరించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినత పత్రం అందజేశారు.. గతంలో జనరల్ ఓపి చేయుటకు ముగ్గురు డాక్టర్లు అందుబాటులో ఉండేవారు, తద్వారా ఉద్యోగులు సత్వరమే డాక్టరని కలిసి వైద్య పరీక్షలు, రిపీట్ మెడిసిన్ తీసుకొని డ్యూటీ కి వెళ్లేవారు. ప్రస్తుతం జనరల్ ఓపి నందు ఒకే డాక్టర్ ఉండటం వల్ల ఉదయం ఎనిమిది గంటలకు వచ్చిన పేషెంట్లు కూడా మధ్యాహ్నం రెండు గంటలు నుండి మధ్యాహ్నం షిఫ్ట్ డాక్టర్ వచ్చేవరకు వేచి ఉండి మూడు గంటల వరకు వైద్య సౌకర్యం కొరకు భోజనానికి కూడా వెళ్లకుండా వేచి ఉండవలసిన పరిస్థితి. గతంలో రక్త పరీక్షలు ఉదయం 8 నుండి 11 గంటల వరకు ఇచ్చిన వారికి మధ్యాహ్నం 12 గంటల లోపు ఒక విడత రిపోర్ట్స్ ఇచ్చేవారు. 12 తర్వాత వచ్చిన వారికి 1 గంట 2 గంటల మధ్య రిపోర్ట్స్ ఇచ్చేవారు.అయితే ప్రస్తుతం ఉదయం ఎన్ని గంటలకు వచ్చి బ్లడ్ ఇచ్చినను మధ్యాహ్నం ఒంటి గంట రెండు మధ్య మాత్రమే రిపోర్ట్స్ ఇస్తున్నారు. దీనివలన జనరల్ చెకప్ కు వచ్చి మధ్యాహ్నం షిఫ్ట్ డ్యూటీ కి వెళ్లే ఉద్యోగులు సెలవు మరియు సిక్కుకు వెళ్ళవలసిన పరిస్థితి. కావున గతంలో ఉన్న విధంగా ల్యాబ్ రిపోర్ట్స్ ను రెండు విడతలుగా ఇచ్చి ఇబ్బందులను తొలగించవలసిందిగా మనవి. గతంలో మందులు విభాగంలో డాక్టర్ రాసిన మందులు రసీదు ప్రింట్ తీసి ఇచ్చేవారు, దాని ద్వారా డాక్టర్ రాసిన మందులను ఏ సమయంలో వాడాలో వివరంగా ఉండేది, ప్రస్తుతం రసీదు ప్రింట్ రాకపోవడం వలన, డాక్టర్ చెప్పిన ముందు కొన్నిసార్లు ఏ సమయంలో వేసుకోవాలో గుర్తులేని పరిస్థితుల్లో ఇబ్బంది పడుతున్నారు.ఈ సమస్యలపై వారు స్పందిస్తూ పరిశీలించి ఒక చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీ పి.టి.డి (ఆర్టీసి) విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి. అంకినీడు, మల్లికార్జున రావు, మజీద్, డి వి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 7న,బెంగళూరులో జరిగే జాతీయ ఓబీసీ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వాల్పోస్టర్ ఆవిష్కరణ...



**విజయవాడ పశ్చిమ జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులకు చెందిన బీసీల హక్కుల సాధన కోసం, కోట్లాదిమంది బీసీలను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఐక్యం చేసి,గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమ జ్వాలలను రగిలిస్తామని, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. మంగళవారం స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో బిపి మండల్ కమిషన్ రిపోర్టును పార్లమెంటుకు సమర్పించిన రోజైన ఆగస్టు 7న,బెంగళూరులో జరిగే జాతీయ ఓబీసీ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వాల్పోస్టర్ ను ఆవిష్కరిస్తూ ఆ మేరకు ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో కేసన మాట్లాడుతూ, గతంలో ప్రతి ఏటా ఆగస్టు 7 వ తేదీన ఢిల్లీ, ముంబై,నాగపూర్,హైదరాబాద్, తిరుపతి,అమృత్ సర్,గోవాలలో నిర్వహించిన జాతీయ మహాసభల వలెనే ఈసారి బెంగుళూరులో నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి నిర్వహించే జాతీయ మహాసభలకు దేశం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఓబిసి నాయకులు-ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు.ఇంకా వారు దేశవ్యాప్తంగా జాతి జన గణనలో బీసీ కులగణన చేపట్టాలని,మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించాలన్నారు. జనాభా దామాషా మేరకు చట్టసభలు- స్థానిక సంస్థలలో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని పలు ప్రధాన డిమాండ్లపై జాతీయ మహాసభ లో చర్చించి,భవిష్యత్తు రాజకీయ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు.

ఈ వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం డి లిమిటేషన్ మరియు మహిళా బిల్లులను పార్లమెంటులో అక్రమ పద్ధతుల్లో ఆమోదించుకోవాలని చూస్తుందన్నారు. బీసీల జనాభా లెక్కల తో సహా, రాజకీయంగా రిజర్వేషన్ల వాటా కోటాలు తేల్చకుండా,మహిళా బిల్లు-డీ లిమిటేషన్ బిల్లులను కేంద్రం ఆమోదించుకోవడాన్ని బీసీ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ఆ బిల్లులు ఆమోదించబడకుండా అడ్డుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఆధిపత్య వర్గాల రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప, ఈ బిల్లుల వల్ల బీసీలకు ఒరిగేదేమీ లేదన్నారు. కేవలం ఆదిపత్య పెత్తందార్ల భార్యలకు, కుమార్తెలకు, ఇతరకుటుంబ సభ్యులైన మహిళల్ని చట్టసభలకు పంపడానికే తప్ప, బలహీన వర్గాలైన బిసి ప్రజలకు రాజకీయంగా జరిగే మేలేమీ లేదన్నారు. ఇకపై బీసీల ఆకాంక్షలను గౌరవించకపోతే జెన్ జీ ఉద్యమ తరహా బీసీ ఉద్యమం దేశవ్యాప్తమవుతుందని శంకరరావు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ,రాష్ట్ర నాయకులు మేకా వెంకటేశ్వరరావు, విజయవాడ నగర అధ్యక్షుడు చిప్పాడ చందు వాకా వెంకటేశ్వరరావు, కోలా అశోక్, మహంతి వాసు, జిల్లా నాయకులు జన్జనం వరప్రసాద్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు జొన్నాదుల వెంకటకృష్ణ,ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ప్రసాద్, ధనుంజయ రావు,దానా గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్న దేవాదాయ ట్రిబ్యునల్ చైర్ పర్సన్



**విజయవాడ పశ్చిమ జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ట్రిబ్యునల్ నూతన చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన రిటైర్డ్ జిల్లా జడ్జి శ్రీమతి ఎ. భారతి మంగళవారం ( ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.నూతన చైర్‌పర్సన్ రాకను పురస్కరించుకుని ఆలయ అధికారులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (డెప్యూటీ ఈఓ) కిషోర్ కుమార్ చైర్‌పర్సన్ మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం నూతన చైర్‌పర్సన్‌కు అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్



**విజయవాడ పశ్చిమ జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ప్రజలకు పాలనను చేరువ చేసేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' కు విశేష స్పందన లభిస్తోంది. ఎమ్మెల్యే ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ సోలంకి రాజు, టీడీపీ 42 వ డివిజన్ ప్రధాన కార్యదర్శి పత్సవ మల్లికార్జునరావు , బీజేపీ డివిజన్ ఇన్చార్జ్ బెన్నా భక్తుల సోమేశ్వరరావు,కూటమి నేతలతో కలిసి వినతులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, వైద్య సహాయం, రేషన్ కార్డులు, గురించి ప్రజలు వినతులు అందజేశారు..చాలా వరకు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, మిగిలిన వాటిని సంబంధిత శాఖల ద్వారా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రజా దర్బార్ల ద్వారా నేరుగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ సోలంకి రాజు, టీడీపీ ప్రధాన కార్యదర్శి పత్సవ మల్లికార్జునరావు , బీజేపీ డివిజన్ ఇన్చార్జ్ బెన్నా భక్తుల సోమేశ్వరరావు అన్నారు .కూటమి నేతలు కామ దేవరాజ్, బొమ్ము రాంబాబు, యర్రంశెట్టి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

## అనారోగ్య బాధితుడికి నిత్యావసర సరుకులు పంపిణీ.



**విజయవాడ పశ్చిమ జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో 46 వ డివిజన్, సిండికేట్ బ్యాంక్ కాలనీ లో నివాసముంటున్న గూడెల శ్రీనివాసరావు(40) కు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ నెలకి సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేశారు..గూడెల శ్రీనివాసరావుకి టీ బీ సోకి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు.. తనకి సాయం అందించాలని ఎన్డీయే కార్యాలయాన్ని సంప్రదించగా ఎమ్మెల్యే ఆదేశాలతో కూటమి నేతలు అవ్వారు శ్రీనివాసరావు, పోతిన భేసు కంటేశ్వరుడు , శివకుమార్ పట్నాయక్,దేవిన హరి ప్రసాద్ , సుజనా మిత్రా కోఆర్డినేటర్ తో కలిసి వారి నివాసానికి వెళ్లి నెలకి సరిపడా బియ్యం నిత్యవసరాలను అందజేశారు.. అడిగిన వెంటనే సాయం అందించిన ఎమ్మెల్యే సుజనా కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

## విద్యార్థిని, విద్యార్థులకు బ్యాగులు ఏక రూప దుస్తులు పంపిణీ



**పెనుగంచిప్రోలు, జూలై 21( వార్త ప్రభ )** రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు చక్కగా చదవాలని వక్తలు సూచించారు. మంగళవారం పెనుగంచిప్రోలు లోని స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్ లోని ఏకరూప దుస్తులు, బ్యాగులను ప్రధానోపాధ్యాయులు నక్కా బాబూరావు ఆధ్వర్యంలో మాజీ మండలాధ్యక్షులు వేగినేటి గోపాలకృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి సభ్యులు గజ కృష్ణమూర్తి, యంఈ ఓ,డి రవీందర్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు , యంఈ ఓ మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో పాఠశాల అభివృద్ధిని సాధించిందని, పేద పిల్లలను దృష్టిలో ఉంచుకొని వివిధ సౌకర్యాలు కల్పిస్తున్నారని కొనియాడారు.స్థలదాత స్వామి గోపాలరావు మాట్లాడుతూ పిల్లలకు మంచి అలవాట్లు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేగినేటి వెంకటరమణ, ముక్కా సత్యనారాయణ, రాఘవరావు, గంటా వెంకటేశ్వరరావు, గజ్జి శ్రీనివాస్, ఉష, నల్లూరి పద్మ, భారతి, స్వర్ణలత, ప్రమీల, , శ్రీదేవి, స్వాతిశిల్ప, త్రివేణి, సైరాబాను తదితరులు పాల్గొన్నారు...

# వ్యవసాయ యాంత్రీకరణకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

- రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు అందుబాటులోకి తీసుకురావడం, వ్యవసాయ వ్యయాన్ని తగ్గించడం, ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం
- కేంద్రం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ ఉప-మిషన్ (ఎస్ఎంఏఎం) పథకం అమలు పై విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశ్న.

లోక్‌సభలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశ్నకు రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ సమాధానం

**విజయవాడ పశ్చిమ జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్రం అమలు చేస్తున్న వ్యవసాయ ఉప-మిషన్ (స్మామ్)యాంత్రీకరణం పథకం అమలు పై కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖను ఆయన పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ సమాధానం ఇచ్చారు.మంత్రి సమాధానం ప్రకారం, రాష్ట్రాలు వ్యవసాయ యాంత్రీకరణ ఉప-మిషన్‌తో పాటు వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖకు సంబంధించిన అన్ని పథకాలను కలుపుకొని ఏకీకృత వార్షిక కార్యాచరణ ప్రణాళికలను (ఏ ఏ పి లు) సమర్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే, వ్యక్తిగత యాజమాన్య ప్రాతిపదికన వ్యవసాయ యంత్రాలు, పరికరాల కొనుగోలుకు రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల లబ్ధిదారుల రాష్ట్రాల వారీ, సంవత్సరాల వారీ వివరాలు వెల్లడించారు.పథకం అమలుపై సమగ్ర ప్రభావ మూల్యాంకనాన్ని నీతి ఆయోగ్ అభివృద్ధి పర్యవేక్షణ మరియు మూల్యాంకన కార్యాలయం (డి ఎమ్ ఈ ఓ) ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2025లో విడుదలైన అధ్యయన నివేదిక ప్రకారం, ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు అద్దె యంత్రాల లభ్యతను పెంచడం ద్వారా స్మామ్ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని స్పష్టం చేసింది. వ్యవసాయ యాంత్రీకరణ వల్ల ఉత్పాదకత పెరగడంతో పాటు శ్రమ వ్యయం కూడా గణనీయంగా తగ్గుతోందని నివేదిక పేర్కొంది.అలాగే, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి సమాచారం ప్రకారం, దేశంలో వ్యవసాయ విద్యుత్ లభ్యత 1971-72లో హెక్టారుకు 0.372 కిలోవాట్ల నుంచి 2021-22 నాటికి హెక్టారుకు 3.045 కిలోవాట్లకు పెరగడం వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ వేగంగా విస్తరిస్తోం దనడానికి నిదర్శనమని కేంద్ర ప్రభుత్వం వివరించిందిరైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు అందుబాటులో ఉండటం వల్ల వ్యవసాయ ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని అన్నారు. చిన్న, సన్నకారు రైతులు కూడా వ్యవసాయ యాంత్రీకరణ ప్రయోజనాలు పొందేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రైతులు ఈ పథకాన్ని మరింత విస్తృతంగా వినియోగించుకుని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు



## బిఎస్సి నర్సింగ్ విద్యా ప్రదర్శనలో మెరిసిన విద్యార్థుల ప్రతిభ



**మచిలీపట్నం జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథం, వైద్య సేవల పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం విద్యా కార్యక్రమాల్లో భాగంగా 2023--2027 బ్యాచ్ బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ పర్యవేక్షణలో, డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ నాయక్, డాక్టర్ శ్రీనివాస్, ఆర్ఎంఓ డాక్టర్ జి. భానుమూర్తి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు సిద్ధం చేసిన వివిధ ఆరోగ్య నమూనాలు, వైద్య పరికరాల ప్రతిరూపాలు, ప్రజారోగ్యానికి సంబంధించిన అవగాహన ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కళాశాల ప్రిన్సిపాల్ రోజా రమణి మాట్లాడుతూ, తరగతి గది బోధనతో పాటు విద్యార్థుల్లో ఆచరణాత్మక పరిజ్ఞానం, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు చూపిన ప్రతిభ అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఎగ్జిబిషన్‌ను సందర్శించిన వైద్యులు, అధ్యాపకులు విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను పరిశీలించి అభినందించారు. ప్రతి నమూనా వెనుక ఉన్న శాస్త్రీయ అంశాలను విద్యార్థులు వివరించడంతో సందర్శకులు ఆసక్తిగా వీక్షించారు. ఆరోగ్య సంరక్షణ, రోగుల సేవ, వ్యాధుల నివారణ, పోషకాహారం, పరిశుభ్రత తదితర అంశాలపై రూపొందించిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమంలో నర్సింగ్ విభాగాధిపతి వరలక్ష్మి, అధ్యాపకులు దుర్గ భవాని, వసంత మాధవి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ సిబ్బందితో సమీక్ష



**సంగం జూలై 21 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం విద్యుత్ శాఖ కార్యాలయంలో నెల్లూరు విజిలెన్స్ విభాగం డీఈ పరిశుద్ధరావు విద్యుత్ శాఖ బుచ్చి డీఈఈ సతీష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్ దొంగతనాలు నివారించడం అనుమతి లేకుండా ఏసీ లు గీజర్లు వాడుతున్న వారికి నోటీసులు ఇచ్చి లోడ్ రెగ్యులరైజ్ చేయడంపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.సంగం మండలంలో విద్యుత్ వ్యవస్థను సాంకేతికంగా మరింత బలోపేతం చేశామని మండల కేంద్రంలో 160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడంతో వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతోందని వివరించారు.వినియోగదారులు కూడా బకాయిలు చెల్లించి శాఖకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈ మన్మథరావు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ



**అనుమసముద్రంపేట జూలై 21 (వార్తాప్రభ)** మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హసనాపురం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పూర్ణలత మరియు మండల విద్యాశాఖాధికారి డి.సాయి ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఈ రోజు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రాజగోపాలా చార్యులు వద్ద చదువుకుని సాఫ్ట్వేర్ ఉద్యోగాలలో స్థిరపడిన మరియు గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూత నివ్వాలన్న సంకల్పం కలిగిన దాతలు మల్లికార్జున బ్రహ్మారెడ్డి మరియు తాండవ కృష్ణ లు విద్యార్థులకు నోట్ పుస్తకాలు పలకలు పెన్నులు పెన్సిల్స్ వున్న బాక్స్ లు మరియు భోజనం పేట్లు పంచడం జరిగినది.ఈ సందర్భంగా విద్యార్థులకు చేయూతనిచ్చిన దాతలను అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు రాజగోపాలా చార్యులను అభినందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫయాజ్ అలీ హబీబా లు పాల్గొన్నారు.

# ప్రతి ఓటులో ప్రజాస్వామ్య స్పందన..

- ప్రజల భాగస్వామ్యమే ప్రజాస్వామ్యానికి అసలైన బలం
- ఓటు హక్కు.. కేవలం హక్కు మాత్రమే కాదు.. బాధ్యత కూడా
- ఓటు విశిష్టత స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి
- ఓటర్ల అర్హత అంశంపై 9-సోపానాల ద్వారా క్షేత్రస్థాయి అధ్యయనం
- విస్తృత వినియోగం లక్ష్యంగా నమూనా ప్రమాణాల రూపకల్పనకు కసరత్తు
- ఓటర్ల అర్హతపై అత్యుత్తమ విధానాలపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో వక్తల మాట





**విజయవాడ, జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రజల భాగస్వామ్యమే అసలైన బలమని, ప్రతి ఓటు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే అమూల్యమైన శక్తి అని వక్తలు పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది కేవలం రాజ్యాంగం కల్పించిన హక్కు మాత్రమే కాదని, ప్రతి పౌరుడు నిర్వర్తించాల్సిన అత్యున్నత బాధ్యత కూడా అని వారు స్పష్టం చేశారు.మంగళవారం నగరంలోని లెమన్ ట్రీ హోటల్‌లో ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ (ఐఐఐడీఈఎం), ఈసీఐ, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ (ఐడియా), ఏపీ సీఈవో సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ల అర్హతలపై అంతర్జాతీయ వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యశాలకు ఈసీఐ, ఐఐఐడీఈఎం, వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల విభాగాల ప్రతినిధులు, విద్యావేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు భౌతికంగా, వర్చువల్‌గా హాజరయ్యారు.లి ఈ కార్యక్రమం ముఖ్య అతిథి, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, దాని సంస్థలు, ఎన్నికల వ్యవస్థలు సజావుగా, సమర్థవంతంగా పనిచేయడమనేది వివిధ పక్షాల చురుకైన, బాధ్యతాయుతమైన భాగస్వామ్యంపై ఆధారపడి ఉంటుందని.. ప్రజల భాగస్వామ్యమే ప్రజాస్వామ్య విజయానికి, విశ్వసనీయతకు, బలోపేతానికి నిజమైన పునాది అని పేర్కొన్నారు. మంచి అవగాహనతో సరైన నిర్ణయం తీసుకోగల ఓటరే ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లడానికి కీలకమన్నారు. తాను విద్యార్థిగా ఉన్న సమయంలో కొన్ని జిల్లాలు, ప్రాంతాల్లో పోలింగ్ శాతం 30% లేదా అంతకంటే తక్కువగా ఉండేదని.. ఆ తర్వాత అది క్రమేణా పెరుగుతూ వస్తోందని.. ఇటీవల పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో ఇది 92 శాతం దాటిందని వివరించారు. ఓటర్లలో అవగాహన, వారి భాగస్వామ్యం కోసం ఈసీఐ తీసుకున్న బలమైన చర్యలు ఈ ఫలితాలకు దోహదం చేశాయన్నారు. ఓటు వేయడం కోసం ప్రజలు తమ జీవనోపాధిని లేదా ఉద్యోగాలను వదిలి సొంత ఊళ్లకు రాకుండా, ఎన్నికల ప్రక్రియలో వారిని ఎలా భాగస్వాములను చేయాలనే దానిపై దృష్టిసారించాల్సిన అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్త అత్యుత్తమ విధానాల అధ్యయనం, సమాచార మార్పిడికి ఇలాంటి కార్యశాలలు ఉపయోగపడతాయని అనిల్‌చంద్ర పునేఠా పేర్కొన్నారు. ప్రసంగంలో భాగంగా స్కాండినేవియన్ దేశాల్లో ఓటర్ల ఉన్నత స్థాయి అవగాహన గురించి కూడా వివరించారు.



**అక్షరక్రమంలోనే కాదు.. పోలింగ్ శాతంలోనూ ముందుండాలి: రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ ఎన్.రమేష్ కుమార్** అక్షరక్రమంలోనే కాదు.. పోలింగ్ శాతంలోనూ ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ ముందుండాలని ప్రత్యేక అతిథి, రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ అన్నారు. ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదని.. అది బాధ్యత కూడా అని, విశిష్టమైన ఓటు హక్కు గురించి యువత తెలుసుకొని, అందరికీ తెలియజేయాలని అన్నారు. పొరుగు దేశాలతో చూస్తే మన భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉందని.. ఇందుకు ప్రధాన కారణం ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తితో, విచక్షణతో పనిచేయడమేనని పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగపరంగా లభించిన హక్కు అని.. దాన్ని బాధ్యతాయుతంగా భావించాలి, గౌరవించాలి, గుర్తించాలి, వ్యవహరించాలని.. అలా లేనప్పుడు అది బాధ్యతారాహిత్యమే అవుతుందన్నారు. కీలమైన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్)కు సంబంధించి బీఎల్‌వోలకు సరైన శిక్షణ అందించి, వారి బాధ్యతను గుర్తుచేస్తూ ఇక్కడి కలెక్టర్లు ముందుకు తీసుకెళ్లడం హర్షణీయమని రమేష్ కుమార్ పేర్కొన్నారు. చట్టపరంగా వచ్చే హక్కులు, రాజ్యాంగ పరంగా వచ్చే హక్కులు, ప్రాథమిక హక్కులు గురించి వివరించడంతో పాటు ఓటు హక్కుకు సంబంధించి వివిధ కేసుల గురించి ఆయన వివరించారు.

**సమ్మిళిత ప్రపంచం కోసం ప్రజాస్వామ్యం: ఏపీ సీఈవో వివేక్ యాదవ్**రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వివేక్ యాదవ్ మాట్లాడుతూ భారత్ ఈ ఏడాది ఇంటర్నేషనల్ ఐడియా కౌన్సిల్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు మన రాష్ట్రం ఈ కీలకమైన అధ్యయన బాధ్యతను చేపట్టినట్లు తెలిపారు. సమ్మిళిత, శాంతియుత, స్థితిస్థాపక, సుస్థిర ప్రపంచం కోసం ప్రజాస్వామ్యం అనే ప్రధాన ఇతివృత్తంతో ఇంటర్నేషనల్ ఐడియాకు భారత్ అధ్యక్షత వహిస్తున్నట్లు వివరించారు. ఓటర్ల అర్హత అంశంపై 9-సోపానాల ద్వారా క్షేత్రస్థాయి అధ్యయనం చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో వినియోగించేలా నమూనా ప్రమాణాలను రాష్ట్రం రూపొందిస్తోందని పేర్కొన్నారు. అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించి, 18 ఏళ్లు నిండిన అర్హులందరికీ ఓటు హక్కు కల్పించి పారదర్శకమైన, లోపరహితమైన ఓటర్ల జాబితాను తయారు చేయడమే ఎస్ఐఆర్ లక్ష్యమని తెలియజేస్తూ కార్యక్రమం ప్రగతిని సీఈవో వివేక్ యాదవ్ వివరించారు.కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనేది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి గొప్ప అవకాశమని పేర్కొన్నారు. సార్వజనీన ఓటు హక్కుతో పాటు ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్, ప్రాంతం మారినప్పుడు ఆటోమేటిక్ షిఫ్టింగ్, రాజకీయ పార్టీలలో నమ్మకం సాధించడం అనేవి ఆదర్శవంతమైన ఓటర్ల జాబితాకు ముఖ్య సూత్రాలన్నారు. స్వచ్ఛందంగా ఆధార్ అనుసంధానం వల్ల భవిష్యత్తులో డిజిటల్ డేటా ఆధారంగా తప్పులు లేని, స్వయంచాలకంగా నమోదయ్యే ఓటర్ల జాబితాను తయారు చేయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముగింపు ఉపన్యాసమిస్తూ.. ఓటర్ల జాబితాలో నమోదు అనేది కేవలం పరిపాలనాపరమైన పని మాత్రమే కాదని, అది ఒక రాజ్యాంగ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా పవిత్రతను కాపాడేందుకు చట్టపరమైన కచ్చితత్వంతో పాటు మానవతా దృక్పథం అవసరమని, అలాగే అకడమిక్ పరిశోధనలు క్షేత్రస్థాయి అధికారుల ప్రత్యక్ష అనుభవాలు అత్యుత్తమ విధానాల రూపకల్పనకు దోహదం చేస్తాయని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు, అధికారులు, భాగస్వామ్య సంస్థలకు అభినందనలు తెలియజేస్తూ, ఈ వర్క్‌షాప్ ద్వారా వచ్చిన సూచనలు భవిష్యత్ ఎన్నికల సంస్కరణలకు, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరచడానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆకాంక్షిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.కార్యశాలలో పలు కీలక అంశాలతో టెక్నికల్ సెషన్లు జరిగాయి. కంపేరిటివ్ లీగల్ ట్రెడిషన్స్, ఫ్రాంఛైజ్ క్వాలిఫికేషన్స్, గ్లోబల్ బేస్‌లైన్స్, అంతర్జాతీయ అత్యుత్తమ విధానాలు, ఓటర్ల అర్హతకు సంబంధించి గ్లోబల్ స్టాండర్డ్స్, ఇంటర్నేషనల్ డేటా మోడల్స్ తదితర అంశాలపై వివిధ యూనివర్సిటీల ప్రముఖులు, ఐఐఐడీఈఎం, ఐడీఈఏ ప్రతినిధులు తదితరులు పవర్ పాయింట్ ప్రజంటేషన్స్ ఇచ్చారు. ప్రశ్న-సమాధానాల సెషన్లతో మేధోమథన చర్చ జరిగింది.

## బిజినెస్ డెవలప్ మెంట్ ప్లాన్ పై శిక్షణ



**సంగం జూలై 21 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం వెలుగు కార్యాలయంలో సంఘమిత్రలు ఈసీ సభ్యులు వీఓఏలు సీసీలకు బిజినెస్ డెవలప్‌మెంట్ ప్లాన్ పై వెలుగు ఏపీఎం రవిశంకర్ రెడ్డి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలో మహిళా సంఘాల బలోపేతం, జీవనోపాధి అభివృద్ధి లక్ష్యంగా చేపడుతున్న వివిధ శిక్షణా మాడ్యూళ్లు 2026--27 సంవత్సరానికి రూపొందించిన యాక్షన్ ప్లాన్ వివరాలను తెలియచేశారు.మొదటి విడతలో నిర్వహించిన ఎంసీఎల్ఎఫ్ విజన్ బిల్డింగ్ ద్వారా మహిళల్లో ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించి వారి ఆశయాలు కలలను సాకారం చేసుకునే దిశగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. మాడ్యూల్-2లో విద్య, ఆరోగ్యం సహా మహిళల జీవితాలకు సంబంధించిన ఎనిమిది కీలక రంగాల్లో మార్పు తీసుకురావడంపై శిక్షణ ఇచ్చామని చెప్పారు. మాడ్యూల్-3 లో మహిళల ఆశయాలను మార్పు అంశాలతో అనుసంధానిస్తూ భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించినట్లు వివరించారు.అదేవిధంగా 2026--27 వార్షిక కార్యాచరణ ప్రణాళిక కింద ఎనిమిది మార్పు అంశాల అమలు గ్రామ సమాఖ్యల నిర్వహణ అవసరమైన బడ్జెట్ కేటాయింపులపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాలను విస్తరించేందుకు అవసరమైన రుణ సదుపాయాలు సాంకేతిక శిక్షణ ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా సామాజికంగా మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఏపీఎం రవిశంకర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆత్మకూరులో డాక్యుమెంట్ రైటర్స్ ఆందోళన



**ఆత్మకూరు జులై 21 (వార్తాప్రభ)** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములో రిజిస్ట్రేషన్ వ్యవస్థలో తెచ్చిన జీవో నెం 396 నూతన విధానానికి వ్యతిరేకిస్తూ జీవోను రద్దు పరచాలని ఆత్మకూరులో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రైటర్స్ స్టాంప్ వెల్డర్స్ ఆందోళన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ యూనియన్ పిలుపుమేరకు పది రోజుల పాటు పెన్‌డౌన్ కార్యక్రమం చేపడుతూ నేడు ఆత్మకూరు రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయ సబ్ రిజిస్టర్ కు తమ సమస్యతో కూడిన వినతిపత్రం అందించారు.ఈ వృత్తి పై ఏళ్ల తరబడి ఆధారపడి కుటుంబ పోషణ చేసుకుంటూ జీవిస్తున్న తమకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం చేపడుతున్న నూతన ప్రైవేటీకరణ విధానంతో తమకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రైవేటీకరణ చేయడం వల్ల ప్రజల ఆస్తులకు కూడా నష్టం కలిగే అవకాశం ఉందని వారు తెలుపుతూ వెంటనే జీవో 396 ను రద్దు పరచాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణంలోని డాక్యుమెంట్ రైటర్లు జీవి కోటేశ్వర రావు సయ్యద్ ఖాజా రంతుల్లా జీఎస్ హరీష్ నాయుడు కోడూరు పెంచలయ్య మీసాల గణేష్ వి.వెంకటేశ్వర్లు ఎం.రమేష్ మరియు స్టాప్ వెల్డర్స్ పాల్గొన్నారు.

## మోడల్ కాలనీలో విస్తృతంగా కార్డన్ సెర్చ్



**ఆత్మకూరు జూలై 21 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆత్మకూరు పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయం వెనుక ఉన్న మోడల్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల గారి ఆదేశాలతో ఆత్మకూరు ఇంచార్జ్ డీఎస్పీ గిరిధర్ సూచనలతో సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సీఐ గంగాధర్ తో పాటు ఆత్మకూరు ఎస్సై లు జంపాని కుమార్ శ్రీనివాసులు రెడ్డి మర్రిపాడు ఎస్సై బలరామిరెడ్డి 30 మంది పోలీసులు పాల్గొన్నారు.ప్రతి ఇంటిని పరిశీలించి ఇక్కడ నివసించి వారి వివరాలు తెలుసుకుంటూ క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భం గా కాలనీవాసులకు సీఐ గంగాధర్, ఆత్మకూరు ఎస్సై జంపాని కుమార్ పలు సూచనలు చేశారు. గంజాయి వాడకంపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలంటూ స్థానికులకు సూచించారు గుడితోపాటు గిరిజన కాలనీ కావడంతో వారి కుటుంబాలలోని చిన్నారులకు తప్పనిసరిగా పాఠశాలలకు పంపించాలని మంచిగా చదివించాలని చదువు వల్ల కలిగే ఉపయోగాలను సిఐ గంగాధర్ స్పష్టంగా వివరించారు. ఈ తనిఖీ లో సరైన పత్రాలు లేని 24 స్కూటర్లను ఒకఆటోను స్వాధీనం చేసుకున్నారు.

## మామడూరు తూర్పుపల్లిలో పొలం పిలుస్తుంది




**చేజర్ల జూలై 21 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని మాముడూరు తూర్పుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పచ్చిరొట్టే విత్తనాలు గురించి ఏపీ ఎయిమ్స్ ఆప్ గురించి యాప్ యొక్క ఉపయోగాల గురించి యాప్ ని ప్రతి ఒక్కళ్ళు డౌన్లోడ్ చేసుకుని వారి యొక్క సందేహాలను తీర్చుకోవాల్సింది గా చెప్పడం జరిగింది.అలానే పొలం ఉన్న ప్రతి రైతు ఏపిఎఫ్ఆర్ లో నమోదు చేసి ఐడిని పొంది ఉండాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగినది.

## బుడమేరులో గల్లంతైన ఒకరి మృతదేహం లభ్యం

### మరొకరికి కోసం గాలింపు చర్యలు ముమ్మరం



**ఇబ్రహీంపట్నం, జూలై 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి బుడమేరు కాలువలో గల్లంతైన వ్యక్తులలో ఒకరి మృతదేహాన్ని కనుగొన్నారు. ఆచూకీ కోసం తీవ్రంగా గాలించిన క్రమంలో సమీపంలోనే బురదలో కూలికిపోయి ఉన్న ఒకరి ఎలుబంటి వాసు (23), మృతదేహాన్ని సోమవారం రాత్రి వెలికి తీశారు. చార్మినార్ కంపెనీలో పనిచేస్తున్న విశాఖపట్నం వాసులు ఎలుబంటి వాసు (23), బైనిబిల్లి కృష్ణారావు (50) ఆదివారం సాయంత్రం బుడమేరులో స్నానానికి దిగి గల్లంతైన విషయం పాఠకులకు తెలిసిందే! బైనిబిల్లి కృష్ణారావు (50) కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. వాసు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామని పోలీసులు తెలిపారు.

## లీకేజ్ విద్యాశాఖ మంత్రి కొనసాగడం దేశ భవిష్యత్తుకే ప్రమాదం బిబి ఎస్ఎఫ్ఐ.




**జగ్గయ్యపేట జులై 21(వార్తప్రభ)**22 మంది విద్యార్థుల బలిదానాలు, లక్షలాదిమంది విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ ప్రణయ్ తేజ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీజేపీ లీకేజీ ప్రభుత్వంగా మారి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అత్యంత ప్రమాదంలో నెట్టిందిని అన్నారు. దానికి ఉదాహరనే గత 10 సంవత్సరాలలో 89 సార్లు పేపర్ లీక్ లతో విద్యను వ్యవస్థను అత్యంత ఘోరంగా దిగజార్చారని అన్నారు. గత నెల 20రోజులుగా సోనమ్ వాంగ్ చుక్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను స్పందించకుండా భగ్నం చేయడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. ప్రభుత్వ నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు ఆదర్శ్, సహాయ కార్యదర్శి ఐషిగోష్ ఈ నెల 20 నుండి ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారని అన్నారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ కు దేశ యువత, విద్యార్థులు సీజెపి పిలుపులో భాగంగా దేశ విద్యారంగంను కాపాడుకోడానికి వేలాది మంది విద్యార్థులు శాంతి యూతంగా ర్యాలీ చేపడితే భారీ పోలీసులను మోహరించి లాఠీఛార్జ్ చేయడం, ఇంటర్ నెట్ ఆపేయడం, మెట్రో లను ఆపేయడం చుస్తే బీజేపీ ప్రభుత్వం ఆందోళన యువత పోరాటానికి భయానికి లోనవుతుందనేది స్పష్టంగా అర్థమవుతుందని తక్షణమే ఇప్పటికైనా యువ, విద్యార్థి పోరాటాలను స్పందించి, దర్మేంద్రప్రధాన్ బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ షేక్. రెహ్మత్, సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండలం పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, ఎస్ఎఫ్ఐ నాయకులు మురళీకృష్ణ, అంకిత, శ్రావణి, హుస్సేన్, వరలక్ష్మి, సిపిఎం పార్టీ నాయకులు కోట కృష్ణ, దంతాల వెంకటేశ్వర్ల షేక్ గౌస్ మియా, కే వెంకటేశ్వరావు, భూశమ్మ, విద్యార్థిని విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జీవో 396 రద్దు చేయాలని డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్ ఆందోళన

**రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఉపసంహరణ, లైసెన్సుల పునరుద్ధరణకు డిమాండ్.**
**డాక్యుమెంట్ రైటర్లకు సంఘీభావం తెలిపిన సిపిఎం నాయకులు.**



**జగ్గయ్యపేట జులై 21 (వార్తప్రభ)** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో ఎంఎస్ నెం.396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ దస్తావేజు లేఖర్ల వృత్తి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు నిరవధిక రిలే నిరాహార దీక్షలు, పెన్‌డౌన్ ఆందోళన మంగళవారం దీక్షలో రెండో రోజుకు చేరాయి. పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్లు, వారి సహాయకులు, స్టాంప్ విక్రేతలు, డీడ్ టైపిస్టులు, డీటీపీ ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు తదితరులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ వీరికి మద్దతు తెలిపారు. అనంతరం సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శి సోమోజీ నాగమణి మాట్లాడుతూ జీవో 396 అమలుతో వీరి జీవనోపాధి దెబ్బతింటుందని, వీరి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, వేలాది కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా సంస్కరణలు అమలు చేయకూడదన్నారు. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను (ఆర్ఎస్‌కేలు) ప్రైవేటు వ్యక్తులకు అప్పగించరాదని, అలా చేస్తే ప్రజల ఆస్తుల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం తమతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జగ్గయ్యపేట మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, సిపిఎం నాయకులు కోట కృష్ణ, దంతాల నరేంద్ర, కాకబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల మండలి సమావేశం



**జగ్గయ్యపేట జులై 21 (వార్తప్రభ)** మండలం, తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధర్మకర్తల మండలి సాధారణ సమావేశం, ధర్మకర్తల మండలి చైర్మన్ గుమ్మా వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి 9 మంది సభ్యులు, ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి సి. హెచ్. రంగారావు పాల్గొన్నారు. సమావేశంలో దేవస్థాన అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు, ఎజెండాలు చర్చించి ముఖ్యమైన తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

**ముఖ్య తీర్మానాలు** దేవస్థానంలో లడ్డు, పులిహోర ప్రసాదాల తయారీ మరియు నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలో, ప్రసాదాల ధరలను సవరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. మరియు దేవస్థానానికి చెందిన చిల్లకల్లు - జగ్గయ్యపేట రహదారి చిల్లకల్లు పరిధిలో ఉన్న 5 ఎకరాల 24 సెంట్ల భూమిని, స్వామివారి హక్కులు సంపూర్ణంగా పరిరక్షించే విధంగా, ఎటువంటి అన్యాక్రాంతాలు లేదా ఆక్రమణలకు అవకాశం లేకుండా 11 సంవత్సరాల లీజు ప్రాతిపదికన ఇవ్వాలని ధర్మకర్తల మండలి సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

# ఎన్‌టీపీసీ సీఎస్ఆర్‌తో విద్యకు ప్రోత్సాహం!!

● 10 వేల మందికి ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ ● 127 పాఠశాలలకు 41 వేల నోట్‌బుక్స్ అందజేత ● 4 మండలాల ప్రభుత్వ పాఠశాలలకు చేయూత ● మొదటి విడత పంపిణీ ప్రారంభించిన డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖి సమంత






**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 21 (వార్తాప్రభ):**కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా ఎన్‌టీపీసీ రామగుండం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భారీ స్థాయిలో నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. సుమారు రూ.15 లక్షల వ్యయంతో 41 వేల నోట్‌బుక్స్‌ను రామగుండం, అంతర్గాం, పాలకుర్తి, కమాన్‌పూర్ మండలాల పరిధిలోని 127 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 10 వేల మంది విద్యార్థులకు అందజేయనుంది. ఈ కార్యక్రమం తొలి విడతను మంగళవారం రామగుండం మండలంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దీప్తి మహిళా సమితి (డీఎంఎస్) అధ్యక్షురాలు రాఖీ సమంత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం, డీఎంఎస్ సభ్యులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎన్‌టీపీసీ రామగుండం నిరంతరం అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న నోట్‌బుక్స్ వారి విద్యాభ్యాసానికి ఉపయోగపడటమే కాకుండా మరింత ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను ప్రోత్సహించడంలో ఎన్‌టీపీసీ కీలక పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, పాఠశాలలకు డ్యూయల్ డెస్క్ బెంచీల ఏర్పాటు, యోగా, కరాటే శిక్షణ కార్యక్రమాలు, విద్యా మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను సంస్థ ఇప్పటికే విజయవంతంగా అమలు చేస్తోందని గుర్తుచేశారు. విద్యార్థుల భవిష్యత్తు బలోపేతమే లక్ష్యంగా చేపడుతున్న ఈ నోట్‌బుక్ పంపిణీ కార్యక్రమం విద్య పట్ల ఎన్‌టీపీసీ రామగుండం నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందని, సమాజ అభివృద్ధిలో సంస్థ తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అండగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

# సింగరేణిలో భారీ వృక్షారోపణ!!

● 'ఏక్ పేడ్ మా కే నామ్'కు ఘన స్పందన ● మాసివ్ ప్లాంటేషన్ డ్రైవ్ విజయవంతం ● రామగుండం ఏరియా-1లో 10 వేల మొక్కలు ● ఆర్జీ-1 ఎస్.ఓ. టు జీఎం చంద్రశేఖర్, డీజీఎం (ఫారెస్ట్రీ) బానోత్ కర్ణ




**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 21 (వార్తాప్రభ):**రామగుండం ఏరియా-1లో పచ్చని భవిష్యత్తు లక్ష్యంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మంగళవారం భారీ స్థాయిలో "మాసివ్ ప్లాంటేషన్ డ్రైవ్" నిర్వహించింది. భారత ప్రభుత్వ "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ఏరియా వ్యాప్తంగా మొత్తం 10 వేల మొక్కలను నాటారు. ఓసీ-5 ప్రాజెక్టులో నిర్వహించిన ప్రధాన కార్యక్రమానికి ఎస్.ఓ. టు జీఎం చంద్రశేఖర్, డీజీఎం (ఫారెస్ట్రీ) బానోత్ కర్ణ హాజరై మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు ఇరువురు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న సింగరేణి పర్యావరణ పరిరక్షణలోనూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి ప్రతి ఏడాది కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకం ద్వారా స్వచ్ఛమైన గాలి, పర్యావరణ సమతుల్యత, జీవవైవిధ్య పరిరక్షణతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఓసీ-5 ప్రాజెక్టులో 5 వేల మొక్కలు, మేడిపల్లి ఓపెన్‌కాస్ట్‌లో 2,500 మొక్కలు, జీడీకే 1, 3, జీడీకే 2,2ఏ, 11 ఇంక్లైన్ గనులు, కార్యాలయాలు, ఇతర విభాగాల్లో మరో 2,500 మొక్కలు నాటడంతో మొత్తం 10 వేల మొక్కల లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, ఏరియా ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ వేణు, స్టాట్యూటరీ మేనేజర్ రమేష్ బాబు, గ్రూప్ ఏజెంట్ యల్ రమేష్, 11 గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు, మేనేజర్లు సుధీర్ జక్కుల్‌వార్, ఇజ్జగిరి శివయ్య, జాన్సన్, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి పచ్చదన పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు.

# ఆటోలో మర్చిపోయిన బ్యాగ్... పోలీస్ స్టేషన్‌లో తెరిచిన క్షణం షాక్..! చివరికి ఊహించని ట్విస్ట్!!!



**మచిలీపట్నం జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా పోలీసులు మరోసారి తన సమర్థవంతమైన పనితీరుతో ప్రజల ప్రశంసలు అందుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన తొలుత సాధారణంగా కనిపించిన ఓ ఫిర్యాదు.. చివరికి పోలీసులనే ఆశ్చర్యానికి గురిచేసిన ఘటనగా మారింది. సేకరించిన వివరాల ప్రకారం.. ఓ దంపతులు జిల్లా పరిషత్ ప్రాంతం నుంచి ఆటోలో తమ గమ్యస్థానానికి బయలుదేరారు. ప్రయాణం ముగిసిన తర్వాత ఆటోలో తీసుకెళ్లిన లగేజ్ బ్యాగ్‌ను మర్చిపోయిన విషయం గుర్తించారు. బ్యాగ్ కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన వారు వెంటనే చిలకలపూడి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్‌లో కూర్చున్న సాధారణ ఆ దంపతుల్లో మహిళ కన్నీళ్లు పెట్టుకోవడం చూసిన పోలీస్ ఉన్నతాధికారి "ఏడవకండి... మీ బ్యాగ్ తప్పకుండా తీసుకొస్తాం" అంటూ ధైర్యం చెప్పారు. అతి సాధారణంగా కనిపించిన ఆ దంపతులను చూసి జాలిపడ్డారు పోలీసులు. అయితే ఆటో నంబర్ గానీ, డ్రైవర్ పూర్తి వివరాలు గానీ చెప్పలేకపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. అయినా వెనుకడుగు వేయని పోలీసులు వెంటనే సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి, ఆటోను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. గంటల వ్యవధిలోనే ఆటోను గుర్తించి డ్రైవర్‌ను సంప్రదించారు. ఆటో డ్రైవర్ మాత్రం నిజాయితీగా స్పందించాడు. ప్రయాణికుల కోసం చాలా సేపు రోడ్లపై ఆటోలు తిరుగుతూ వెతికానని చెప్పాడు. వారు కనిపించకపోవడంతో ప్రయాణికులు తిరిగి వస్తారనుకుని బ్యాగ్‌ను ఆటోలోనే భద్రంగా ఉంచినట్లు తెలిపాడు. అప్పటికే పోలీసులు ఆటో డ్రైవర్ ను సంప్రదించడంతో బ్యాగ్‌ను పోలీసులకు అప్పగించాడు. బ్యాగ్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి పోలీసులు దంపతులకు అందజేశారు. పోయిందనుకున్న బ్యాగ్ తిరిగి దొరకడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

**అయితే అసలు ట్విస్ట్ అప్పుడే మొదలైంది.** బ్యాగ్‌లోని వస్తువులన్నీ సక్రమంగా ఉన్నాయో లేదో చూసుకోవాలని పోలీసు అధికారి సూచించడంతో, తాళం తీసి బ్యాగ్‌ను తెరిచారు. బ్యాగ్ తెరుచుకున్న క్షణం అక్కడ ఉన్న పోలీసులు, సిబ్బంది ఒక్కసారిగా అవాక్కయ్యారు. అందులో ఉన్నది సాధారణ సామాను కాదు...దాదాపు రూ. 30 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, కోటి రూపాయలు విలువైన ఆస్తి పత్రాలు!ఆ దృశ్యం చూసిన పోలీసు అధికారులు సైతం ఆశ్చర్యానికి గురయ్యారు. ఇంత విలువైన ఆస్తి ఉన్న బ్యాగ్‌ను ఆటోలో ఎలా మర్చిపోయారనే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ అమూల్యమైన ఆస్తిని క్షేమంగా తిరిగి అందించిన చిలకలపూడి పోలీసులకు ఆ దంపతులు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా మొదలైన ఒక ఫిర్యాదు... చివరికి రూ.1.30 కోట్ల విలువైన ఆస్తిని యజమానులకు చేరవేసిన ఘటనగా మారింది. నిజాయితీతో వ్యవహరించిన ఆటో డ్రైవర్, సమయస్ఫూర్తి, సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతంగా స్పందించిన చిలకలపూడి పోలీసులు మరోసారి ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు.

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం, అన్నదానం, సేవా కార్యక్రమాలు నిర్వహణ



**జగ్గయ్యపేట జులై 21 (వార్తప్రభ)** శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జన్మదినాన్ని పురస్కరించుకుని జగ్గయ్యపేటలోని వెంకటకృష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అధినేత మార్తి వీర కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, అన్నదానం మరియు పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని శ్రీరాం చిన్నబాబు కుమారుడు శ్రీరాం కృష్ణ సిద్ధార్థ రాయ్ (సిద్ధు) రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఒకరి రక్తదానం మరొకరి జీవితాన్ని కాపాడగలదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పలువురు ప్రజలకు భోజన ప్రసాదాన్ని అందజేశారు. ఈ సేవా కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, వైద్యులు,




యువకులు, అభిమానులు, స్వచ్ఛంద కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవ మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. మరియు పట్టణంలోని పలు ప్రాంతాల్లో అభిమానులు, నాయకులు ఆధ్వర్యంలో అన్నదాన, సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద దేవరబోయిన బాల , పెయింటర్ కోటి, ఏడుకొండలు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో శ్రీరాం సాయి ప్రసాద్ తనయుడు శ్రీరాం కృష్ణ నిహార్ పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నున్న సాయి ఆధ్వర్యంలో నిర్వహించిన పేషెంట్లకు బ్రెడ్‌లు, పండ్ల పంపిణీ కార్యక్రమంలో శ్రీరాం కృష్ణ నిహార్ పాల్గొని రోగులకు బ్రెడ్‌లు, పండ్లు అందజేసి వారి ఆరోగ్య క్షేమాలను ఆకాంక్షించారు. అదేవిధంగా జగ్గయ్యపేట పట్టణంలోని కొత్త రైతు మార్కెట్ వద్ద ఓర్సు పెద్ద వీరన్న, పేరయ్య, బిలాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో శ్రీరాం చిన్నబాబు తనయుడు శ్రీరాం కృష్ణ సిద్ధార్థ రాయ్ పాల్గొని అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా జగ్గయ్యపేట ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో కోదాడ వద్ద గల దుర్గాపురం మదర్సాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు శ్రీరాం ధనుంజయ (చిన్నబాబు) తనయుడు శ్రీరాం కృష్ణ సిద్ధార్థ రాయ్ పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజాసేవలో మరెన్నో విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విలువల నిధులు అన్నమయ్య సంకీర్తనలు




**విజయవాడ పశ్చిమ జులై 21:(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజ సభ్యుల మధ్య అన్యోన్య స్నేహ సంబంధాలతో పాటు మానవీయ విలువలను కూడా పెంచే ఎన్నో విలువైన విషయాలు అన్నమయ్య సంకీర్తనల్లో ఉన్నాయని సుప్రసిద్ధ గాయని, 'అన్నమయ్య పదకోకిల' పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ శోభారాజు అన్నారు. జక్కంపూడి లోని డోకిపర్తి ఉపేంద్ర హై స్కూల్లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో శోభారాజు "అన్నమయ్య సంకీర్తనల్లో విలువలు" అంశంపై ఉదాహరణ పూర్వక ప్రసంగం చేశారు. వెంకటేశ్వరుడిని ప్రార్థిస్తున్న రూపంలో మనిషి అలవాటు చేసుకోవాల్సిన సంస్కారపూరితమైన విలువలను తన సంకీర్తనల్లో అన్నమయ్య ప్రకటించాడన్నారు. నీతి, దయ, క్షమాగుణం, ధర్మం, క్రమశిక్షణ, కుటుంబ సంబంధాలు, ఆధ్యాత్మిక చింతన వంటి అంశాలను అన్నమయ్య తన కీర్తనల్లో ప్రకటించిన విధానాన్ని ఆయా కీర్తనలను పాడుతూ శోభారాజు వివరించారు. అన్నమయ్య సంకీర్తనలు నేర్చుకోవడం ద్వారా బాల్యం నుంచే విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ సంస్కారం వంటి విలువలను పెంచే అవకాశం ఉంటుందన్నారు. బాల్యం నుంచే వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అత్యుత్తమ బోధన అన్నమయ్య సంకీర్తనలు ఉంటుందన్నారు. తన బృందంతో కలిసి అన్నమయ్య కీర్తనలను అత్యద్భుతంగా గానం చేసి ప్రేక్షకులను సమ్మోహన పరిచారు. స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించడమే తమ పాఠశాల లక్ష్యమని చెప్పారు. ప్రిన్సిపాల్ పి. శ్యామల మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం శోభారాజు వంటి ఉత్తమ గాయకుల ద్వారా తమ విద్యార్థులకు నైతిక విలువల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. స్కూల్ కమిటీ అధ్యక్షురాలు డి సుజాత,హిందూ హైస్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు, కమిటీ సభ్యులు జి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాఖాన్ పేట లో వి.హెచ్.పి. సనాతన ధర్మం కార్యక్రమం



**మచిలీపట్నం జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో ముస్తాఖానపేట మహాలక్ష్మి అమ్మవారి ఆలయం సమీపం లోని ఎస్.టి. కాలనీలో సనాతన ధర్మ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీ కూనపురెడ్డి శ్రీనివాసరావు, ఘంటా సురేష్ లలితకుమారి, వర్రె రాజశేఖర్, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, వెన్నా నాగఫణి రాజు, పద్మరాజు, మార్రి వెంకటేశ్వరరావు, దూళిపాల రాము, కుంభ రవికిరణ్, సైచరణ్, రమేష్‌బాబు, నాగరాజు, రమణయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సనాతన ధర్మం యొక్క గొప్పతనం ఆచారాలు, సంప్రదాయాలు మరియు సమాజ నిర్మాణంలో దాని పాత్ర గురించి పాల్గొన్నవారికి వివరంగా బోధించారు. తదనంతరం విశ్వ హిందూ పరిషత్ తరపు కొట్టి సుచిత్ర రాములవారి ఫోటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ జిల్లా ప్రభారి పి.వి.ఎస్. నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లి చేతిలో తనయుడు హతం.

**చల్లపల్లి: అవనిగడ్డ: జులై 21(వార్తాప్రభ ప్రతినిధి)** కన్నతల్లి చేతిలో తనయుడు హతమైన విషాద సంఘటన కృష్ణా జిల్లా చల్లపల్లిలో చోటు చేసుకుంది. ఆలశ్యంగా వెలుగు చూసిన హత్యోదంతం స్థానికంగా కలకలం రేపింది. ఈ దారుణానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక పడమర వీధికి చెందిన మోతుకూరి నాగ వెంకట దుర్గా ప్రసాద్ (34)తన తల్లి నాగమణి తో కలిసి నివశిస్తున్నాడు. సోమవారం రాత్రి దుర్గా ప్రసాద్ మద్యం మత్తులో తల్లి నాగమణితో గొడవ పడి దాడికి పాల్పడగా తాను ఎదురుతిరిగి కొట్టగా తన కుమారుడు ఇంట్లోనే స్పృహ లేకుండా పడిపోయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం తల్లి నాగమణి పోలీసులకు తెలపడంతో విషయం వెలుగులోకి వచ్చింది. తల్లి నాగమణి ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన చల్లపల్లి ఎస్ఐ డి.దుర్గాంజనేయులు ఘటనకు సంబంధించిన వివరాలు సిఐ ఈశ్వరరావు కు తెలుపగా హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న సిఐ , ఎస్ఐలు నేరస్థలాన్ని పరిశీలించి సమాచారాన్ని అవనిగడ్డ డిఎస్పీ అభిషేక్, ఉన్నతాధికారులకు అందించారు. వెంటనే స్పందించిన డిఎస్పీ అభిషేక్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి క్లూస్ టీం , ఫోరెన్సిక్ బృందాలను రప్పించాలని ఆదేశించి సిఐ ఎస్ఐలకు పరిశోధనకు సంబంధించి పలు సూచనలు చేశారు. క్లూస్ టీం , ఫోరెన్సిక్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని పలు ఆధారాలు సేకరించారు. విఆర్ఓ పంచనామా ముగించిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దుర్గా ప్రసాద్ హత్య సమాచారం దావానంలా వ్యాపించడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. దుర్గా ప్రసాద్ మృతితో అతని నివాస ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



ఫైల్ ఫోటో

## భార్య చేతిని నరికిన భర్త...

**గుడ్లవల్లేరు:జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని అంగలూరుకు చెందిన ముత్యాల సురేష్ తన భార్య ముత్యాల హైమావతిని కత్తితో చేతిపై నరికాడు. ఈ దారుణంపై గుడ్లవల్లేరు పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే...పోలీసులు కేసు నమోదు చేయటం బాధితురాలు హైమావతి మంగళవారం విలేకరులకు తెలిపారు. అనుమానం జబ్బుతో తన భర్త అస్తమానం తనను వేధిస్తున్నాడని ఆరోపించారు. తనను ప్రేమించి 11ఏళ్ల క్రితం సురేష్ వివాహం చేసుకున్నాడని చెప్పారు. తమకు ఇద్దరు పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. ఈ నెల 16వ తేదీన తన చేతిపై కత్తితో తన భర్త నరికాడని హాస్పటల్ నుంచి వచ్చి ఫిర్యాదు చేసినా...గుడ్లవల్లేరు పోలీసులు కేసు నమోదు చేయటం లేదని హైమావతి ఆరోపించారు. తనను నరికిన రోజు స్థానికులు అడ్డుకుంటే...వారిపై కూడా తన భర్త దాడి చేశాడని చెప్పారు. ఆ స్థానికులే పోలీసులకు సమాచారం ఇచ్చినా...కేసు నమోదు చేయటం లేదని ఆరోపించారు. తనను నరకడమే కాకుండా మానసికంగా...శారీకంగా వేధిస్తున్నా ఎఫ్ఐఆర్ నమోదు చేయని పోలీసులు మహిళలకు ఎక్కడ రక్షణ కల్పిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.



# పంటల బీమాను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి .. వ్యవసాయ అధికారులు...




**కృత్తివెన్ను,జూలై 21 (వార్తాప్రభ) :** మణిమేశ్వరం పెదపాంద్రాక గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిజింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి రమ-ణి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన గురించి వివరించారు. పంటల భీమా పథకం ఖరీఫ్-2026 ను ఆంధ్ర ప్రదేశ్ మరియు భారత ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్నాయి అని తెలిపారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం కరువు తుఫాన్ లు అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి భీమా పరిహారం చెల్లించుట ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ పథకంలో చేరటానికి అర్హులని తెలియజేశారు. వరి పంటకు గ్రామం యూనిట్ గా ప్రతి ఎకరానికీ రైతు ప్రీమియం వాటా రూ. 830 /- కట్టి మీసేవా కేంద్రాలలో లేదా పంట రుణం తీసుకున్నట్లు అయితే సంబంధిత బ్యాంకులో ప్రీమియం ఆగస్టు 15 వ తేదీ లోపు చెల్లించి ఈ పథకం కింద అర్హత పొందాలని తెలియజేశారు. ఖరీఫ్-2026 కు సంబంధించి ఈ- పంట నమోదు ప్రక్రియ ప్రారంభం అయిందని రైతులందరూ తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకములలో అర్హత వచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.రమాదేవి మండల వ్యవసాయ అధికారి నూరున్నీసా గ్రామ రైతులు, వ్యవసాయ సహాయకులు సరిత అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

**ఎండపల్లి లో పొలం పిలుస్తుంది కార్యక్రమం..** ఎండపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ఏడీ ఎన్. రమాదేవి హాజరై రైతులకు పంట బీమా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి రైతు కేవలం రూ.830 చెల్లించి పంట బీమా చేయించుకోవడం ఎంతో శ్రేయస్కరమని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, అనుకోని పరిస్థితుల్లో పంట నష్టపోయినప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో పంట బీమా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పంట బీమా చేయించుకోవాలనుకునే రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో సమీపంలోని మీ సేవా కేంద్రం లేదా గ్రామ సచివాలయంలో నమోదు చేసుకోవచ్చని వివరించారు. అలాగే కౌలు రైతులు కూడా ఈ పంట బీమా పథకాన్ని వినియోగించుకోవచ్చని ఆమె తెలిపారు. అనంతరం నీరు లేక ఎండిపోతున్న పలువురి రైతుల పొలాలు ఎ డి ఎ రమాదేవి ఎ ఓ కిరణ్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పీ.ఎం. కిరణ్, వీఏఏ కె. మహేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తాము పండించే పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి -ఎంఏవో కె.సిహెచ్. సూరిబాబు

● కవులూరు లో పొలం పిలుస్తుంది




**జి.కొండూరు(కవులూరు),జూలై 21 (వార్తాప్రభ) :** ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో భాగంగా రైతులు తాము పండించే పంటలకు ఇన్సూరెన్స్ చేయిం చుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరిబాబు పేర్కొన్నారు. మండలం లోని కవులూరు గ్రామంలో మంగళవారం పోలిం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఎంఏవో సూరిబాబు ఏయే పంటలు ఏ యూనిట్ కింద వస్తాయి, ఎకరా కి ఎంత ప్రీమియం చెల్లించాలో రైతులకు వివరించారు. వరి గ్రామ యూనిట్ గా కింద తీసుకోవడం జరిగితుందని వరి పంట వేసిన రైతు ఎకరాకు ప్రీమియం కింద రూ. 850 లను 15 ఆగస్టు 2026 వ తేదీ లోగ చెల్లించాలని,ఎర్ర మిరప మండల యూనిట్ కింద తీసుకోవడం జరిగితుందని ఎర్ర మిరప సాగు రైతు ఎకరాకు ప్రీమియం కింద రూ.1800 లు చెల్లించాలని, పెసలు , మొక్కజొన్న జిల్లా యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని పెసర రైతు ఎకరాకు రూ. 360 లు, మొక్కజొన్న రైతు ఎకరాకు రూ. 370 లు చెల్లించాల్సి ఉందని వెల్లడించారు. ఈ మూడు పంటలు(ఎర్ర మిరప, పెసలు, మొక్కజొన్న)సాగుచేస్తున్న రైతులు 31జూలై 2026 తేదీ లోగ ప్రీమియం చెల్లించాలని తెలిపారు. అలాగే పునర్వ్యవస్థీ కరించబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం ఖరీఫ్-2026 సీజన్ కి సంబంధించి ప్రత్తి పంట(మండల యూనిట్)కు ఎకరాకు రూ. 1900 లను జూలై 24, 2026 తేదీ లోగ రైతు చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి సూరిబాబు తెలియజేశారు. బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకునే రైతులకు సంబంధిత బ్యాంకు వారు రైతు ప్రీమియం ను డెబిట్ చేసి ప్రీమియంను నేరుగా భీమ కంపెనీకి చెల్లిస్తుందన్నారు. ఏదైన కారణం వలన భీమా అవసరం లేదనుకుంటే,నోటీఫై చేసిన పంట నమోదు కోసం నిర్దేశించిన కటాఫ్ తేదీ కి కనీసం 2 రోజులు ముందు ప్రీమియం తగ్గింపును నిలిపివేయాలనే అభ్యర్థనను లిఖిత పూ-ర్వకం గా బ్యాంకు కు సమర్పించాలన్నారు. రుణం తీసుకోని రైతులు తమ సమీపంలోని కామన్ సర్విస్ సెంటర్ (ఎంఎ),గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఆధార్, భూమి/ కౌలుకార్డ్ పంట వేసిన ధృవ పత్రం మరియు బ్యాంకు వివరాలు సంబంధించిన పత్రాలు సమర్పించి ఆన్ లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి రసీదు పొందవచ్చు అని రైతులకు తెలిపారు.

# ముద్రగడ్డ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం..

● "మా మిత్రమండలి" నాయకుల భరోసా ● 50 కార్లతో విజయవాడ నుంచి కిర్లంపూడికి చేరుకుని ముద్రగడ్డ సమాధి వద్ద ఘన నివాళులర్పించిన మా మిత్రమండలి




**విజయవాడ,జూలై 21 (వార్తాప్రభ) :** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో గాంధీనగర్ మా మిత్రమండలి కార్యాలయం నుండి మంగళవారం ఉదయం భారీ కార్ల ర్యాలీగా బయలుదేరిన మా మిత్రమండలి సభ్యులు, నాయకులు కాపు ఉద్యమ నేత ముద్రగడ్డ పద్మనాభం స్వగ్రామమైన కాకినాడ జిల్లా కిర్లంపూడికి చేరుకుని ఆయన సమాధి వద్ద ఘన నివాళులర్పించారు. దాదాపు 50 కార్లలో 200 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముద్రగడ్డ పద్మనాభం సమాధి వద్ద కాపు సంఘాల నాయకులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులతో కలిసి మా ఆర్ట్స్ అధినేతలు చింతల రామారావు, చింతల రవికుమార్ పూలమాలలు సమర్పించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన సమాజం కోసం చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. కాపు సమాజ హక్కులు, ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడిగా ముద్రగడ్డ పద్మనాభం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. అనంతరం ముద్రగడ్డ పద్మనాభం సతీమణి, కుమారులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, మా మిత్రమండలి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైన ప్రతి సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మా ఆర్ట్స్ అధినేతలు చింతల రామారావు, చింతల రవికుమార్ మాట్లాడుతూ, పెద్దలు ముద్రగడ్డ పద్మనాభం కాపు సమాజ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో సమాజ సేవ కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో: మా ఆర్ట్స్ అధినేతలు చింతల రామారావు, చింతల రవికుమార్, అడబాల సత్యనారాయణ, చింతల అనిల్, నవనీతం సాంబశివరావు, అంజి, శ్యామ్, హరి, యశోధర్, కొండ, బాలాజీతో పాటు మా మిత్రమండలి నాయకులు, కాపు సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

## పోలీసు కానిస్టేబుల్ పోస్టులు 10 వేలు పెంచాలి




**కాకినాడ, జూలై 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన 11,639 పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని లేని పక్షంలో నిరుద్యోగులంతా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో విజయవాడ నిర్వహిస్తామని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న హెచ్చరించారు. కాకినాడలో నిరుద్యోగులు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొండయ్యపాలెం బ్రిడ్జి జెండా సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట రోడ్డు పైనే బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వానికి నిరుద్యోగ యువత తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఖాళీలతో సంబంధం లేకుండా, నిరుద్యోగులతో సంబంధం లేకుండా కేవలం 2500 పోస్టులు నోటిఫికేషన్ ఇవ్వడానికి సిద్ధపడటం సిగ్గుచేటన్నారు. కనీసం పది వేల పోస్టులతో కూడిన నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో 7 సంవత్సరాలుగా నోటిఫికేషన్ లేనందున అర్హత వయస్సు 35 సం పెంచాలని డిమాండు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం గతంలో 19,999 ఖాళీలు ఉన్నాయని అసెంబ్లీలో హోంశాఖమంత్రి అనిత ప్రకటించడం జరిగిందని, కానీ 11,639 పోస్టులకు ఆర్థికశాఖ అనుమతిని బోర్డు కోరడం జరిగిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్లో జాబులే లేవన్నారు. నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు ఏమో డిగ్రీ, పిజీలు చదివిన వారికి ఒక్క ఉద్యోగం లేదని కానీ ఇంటర్ ఫేయిల్ అయినా వారు మూడు, నాలుగు శాఖలకు మంత్రులుగా ఉన్న పరిస్థితి మన రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యల పై ఢిల్లీ పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఉపాధి ముసుగులో లక్షల ఎకరాల ప్రభుత్వ, రైతుల భూములను పెద్ద పెద్ద కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెట్టి కమిషన్లు కక్కుర్తి పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం. ఇప్పటికే అనేక జిల్లాలో ఉద్యమం ప్రారంభం అయిందని రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి పోస్టులు పెంచకపోతే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్ హరేంధిర ప్రసాద్'కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు టి రాజా, వాసు, సత్యం, జయరాం, ఆదర్శ కార్తిక్, రాజు, రామకృష్ణ, నిరుద్యోగ అభ్యర్థులు అంజిబాబు, ప్రదీప్, కార్తీక్, వీరేంద్ర, కృష్ణకుమారి, అమృతవల్లి, ఐశ్వర్య, నాగమణి, కర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు......



**కృత్తివెన్ను,జూలై 21 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల పరిధిలోని ఎండపల్లి పంచాయితీ శివారు గాధీనగర్ లో కొత్త కాలనీ వాసులు కోరికపై వెంటనే స్పందించిన స్థానిక పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ వారికీ 13 నూతన విద్యుత్ స్తంబాలు వేయించడంతో ఇటీవల కాలనీ వాసులు టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్యతో కలిసి వెళ్లి కాగిత కృష్ణా ప్రసాద్ కు ధన్యవాదములు తెలిపారు. అలాగే తమ కాలనీకి వచ్చే రోడ్డు మార్గం అద్వాన్నంగా ఉందని విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయంలో ఇబ్బంది పడుతున్నారని రోడ్డు బాగు చేయించాలని శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ను కోరారు. గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పిన వెంటనే స్పందించిన కాగిత కృష్ణ ప్రసాద్ రోడ్డును బాగు చేయించడానికి మంగళవారం జేసీబీ నీ పంపారు అని తమ సమస్యలు చెప్పిన వెంటనే స్పందిస్తూ వెంటనే పరిష్కారం చూపుతున్న శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ కి కాలనీ వాసులు మరొక్కసారి ధన్యవాదాలు తెలియచేసారు. కూటమి నాయకులు దగ్గర ఉండి మరి రోడ్డును బాగు చేయిస్తూ ఉండటం పట్ల వారికీ కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య, బిజెపి నాయకుడు దాసరి శ్రీను మాజీ సర్పంచ్ పుప్పాల నరసింహా చిటికినేని వెంకన్న, పి.త్రిమూర్తులు ఆకుల కృష్ణ ఈమన శివ జె.నాగబాబు ప్రత్తి పోతురాజు పెనబోతు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.......

# మల్లికార్జున్ గర్గే పుట్టినరోజు వేడుకలు



**తిరువూరు,జూలై 21 (వార్తాప్రభ) :** తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజ్యాస ప్రతిపక్ష నాయకులు,దళిత ముద్దుబిడ్డ మల్లిఖార్జున ఖర్గే 84 వ.జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి ఘనముగా నిర్వహించి,ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన,1972 నుంచి 2009 వరకు కర్ణాటక శాసనసభ్యులుగా, ప్రతిపక్ష నాయకునిగా,పి.సి.సి.అధ్యక్షులుగా,2009 నుంచి పార్లమెంట్ సభ్యులుగా,కేంద్ర మంత్రిగా,రాజ్యసభలో ప్రతిపక్ష నాయకునిగా,అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా,తన రాష్ట్రానికి,దేశానికి,కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవలు అందిస్తున్నారని,ప్రస్తుత బి. జె.పి.ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలలో భాగంగానే ఢిల్లీలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలలో 152 పరీక్షా పత్రాల లీకేజీలపైన శాంతియుత పద్ధతిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సోనమ్ వాగ్చుగ్ యెడల,విద్యార్థుల యెడల కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు అప్రభుత్వ పతనానికి నాంది అని తిరువూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాశరావు, తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీవన్ బాబు,బి.సి.రాష్ట్ర నాయకులు గంజ కృష్ణమోహన్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగుండ్ల గోపాలకృష్ణ, ఇజ్జాడ జగన్నాద రావు,గంధం శ్రీనివాసరావు, ఇమ్మనేని శ్రీనివాసరావు,పర్వతం రామారావు,చిన్నంశెట్టి నాగేశ్వరరావు, పగుట్ల చంద్రయ్య,యద్దనపూడి రాములు తదితరులు పాల్గొనినారు.

# ఆశీస్సులు అందించిన ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు



**విస్సన్నపేట,జూలై 21 (వార్తాప్రభ) :** చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి గరికపాటి మిధునకు తిరువూరు నియోజకవర్గ సీనియర్ టిడిపి యువ నాయకులు ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు నూతన వస్త్ర బహుకరణ ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలో హాజరై తమ ఆశీస్సులు అందించారు. అనంతరం మిధున తల్లిదండ్రులైన డాక్టర్ అలేఖ్య బిందు మాధవ్ ఐపీఎస్ ల ఆత్మీయ సమావేశంలో ముచ్చటించిన అనంతరం వారితో కలిసి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలకు ఎస్.ఐ. అర్జున్ హెచ్చరిక



**పెనుగంచిప్రోలు,జూలై 21 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో ని గ్రామ ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తం గా ఉండాలని ఎస్ ఐ అర్జున్ సూచించారు, రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం నిధులు విడుదల చేసే సమయంలో సైబర్ నేరగాళ్లు అవకాశం గా తీసుకుంటారని తెలిపారు, తెలియని నంబర్లు నుండి ఫోన్ చేసి ఓటీపీలు అడిగినా ఎవరికీ చెప్ప వద్దు అన్ని ప్రజలను కోరారు, అనుమానిత కాల్స్ పట్ల జాగ్రత్త గా ఉండాలని తెలిపారు.

# 2వ రోజు డాక్యుమెంట్ రైటర్లు నిరసన



**గుడివాడ,జూలై 21 (వార్తాప్రభ) :** జీవో 396 రద్దు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు నిరసన కార్యక్రమన్ని 2వ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా రైట్ల యూనియన్ అధ్యక్షుడు బట్టిపాటి వీరారెడ్డి, సినియర్ రైటర్ బద్రినాథ్‌లు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెం.396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లతో పాటు స్టాంప్ వెండర్లు, సభ్యులు కోన వెంకటనాగార్జున, బాలు, పద్మావతి ,నారాయణ, చంద్రాల దీలిఫ్‌కుమార్, రంగరావు, బొగ్గవరపు అశోక్‌కుమార్, బి.శ్రీధర్, కొలుసు శివకుమార్, ఈశ్వరి, సునీల్, రాజీ, నాగేశ్వరమ్మ, బాలసుబ్రహ్మణ్యం, చద్రరావు, ఏడుకొండలు, నవీన్, దుర్గమ్మ, రవితేజా, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు నోటీసులు వెనక్కి తీసుకోవలని టిడ్కోకాలనీ అభివృద్ధి కమిటి బ్యాంక్ ముట్టడి




**గుడివాడ,జూలై 21 (వార్తాప్రభ) :** టిడ్కో కాలనీ సీ94ఎస్11.జంపాన హైమవతి, బి13.జి.9.పాలూరి లక్ష్మీదుర్గ ఇళ్లను జాప్తు చేయాలని యూనియన్ బ్యాంక్ ఇచ్చిన కోర్టు నోటిసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటి అధ్వర్యంలో బాంక్‌ను ముట్టడించారు. మంగళవారం స్థానిక పెద్దకాలువ సెంటర్‌లోని యూనియన్ బ్యాంక్‌ను టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా కమిటి అధ్యక్షా, కార్యదర్శులు సయ్యద్ నూరున్నిసా, బసవఅరుణాలు మాట్లాడుతూ టిడ్కో కాలనీలో నివాసం ఉంటున్న పేదలకు బ్యాంక్ అధికారులు డబ్బులు చెల్లించలేదని జాప్తు చేస్తామని నోటిసులు ఇవ్వడం దారుణమన్నారు. బాంక్ అధికారులు డబ్బులు లేని సమయ్యంలో ఇలాంటి నోటిసులు ఇవ్వడం భాదకరమన్నారు. తమ ఇప్పుడు డబ్బులు చెల్లిచంలేమని కాలనీలో నివాసించే లబ్దిదారులు బ్యాంకు మేనేజర్‌కి సామూహిక వినతిపత్రాలు అందుచేశారు. ఈ కార్యక్రమంలో టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు టి.అప్పలనాయుడు, సభ్యుడు షైక్ శుభాని, కంచర్ల దుర్గ, కొల్లి సింహచలం జంపన హైమవతి, పాలూరి దుర్గారావు, నుకల ధనలక్ష్మి, రమణ, బక్కా వెంకటేశ్వరమ్మ ,సింగవరపు రాంబాబు, నక్కా నరసమ్మ, ఇందిరా, దిల్షాద్ బేగం, వి.ఈశ్వరమ్మ, ఎన్.సామ్రాజ్యం, కొట్టాడు లీలావతి, జరీనా, పార్వతి, సుధ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా బాల మందిర్ విద్యార్థులకు కంటి వైద్య శిబిరం



**అమలాపురం,జూలై 21 (వార్తాప్రభ) :** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో నేత్ర వైద్యులు కె.రజని సుమారు 200ల మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు అని పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ తెలిపారు. వీరిలో పదిమంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ప్రతి విద్యార్థి ఆకుకూరలు, పండ్లు తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఆరోగ్య కార్యకర్తలు ధనవరలక్ష్మి, నాగలక్ష్మి, మినాక్షి ,దుర్గా లక్ష్మి,మమత ఆయా లు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు భీమా నగదు అందజేత..



**కోడూరు, జూలై 21 (వార్తాప్రభ) :** ఉల్లిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ఖాతాదారులు షేరు శ్రీనివాసరావు, పెదశింగు నాగేశ్వరమ్మ, విశ్వనాథపల్లి కొండయ్య ఇటీవల మృతి చెందారు. మంగళవారం పి ఎ సి ఎస్ అధ్యక్షులు బొలిశెట్టి విఠల్ రావు మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల భీమా నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు కే డీ సీ సీ బ్యాంక్ బ్రాంచి మేనేజరు ఎం.వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్ కే.ఫణీంద్ర బాబు, సంఘ పర్సన్ లు విశ్వనాథపల్లి ప్రభుదాసు, బడే శ్రీనివాసరావు, సంఘ సెక్రెటరీ మత్తి అర్జునరావు,సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛత కు దూరంగా బాలయోగి నగర్

● మైలవరం పట్టణంలోని బాలయోగి నగర్ లో పడకేసిన పారిశుధ్యం
● అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ ● నగర్ వాసులపై దోమలు దండయాత్ర ● స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ పథం కు తూట్లు ● పట్టించుకునే వారేరి.....?





**మైలవరం,జూలై 21 (వార్తాప్రభ) :** గ్రామాలను స్వచ్ఛతగా తీర్చిదిద్దేందు కు ప్రతివారం పంచాయతీరాజ్ శాఖ అధికారులు గ్రామాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ పథం అంటూ గ్రామాలలో బ్యానర్లు పట్టుకొని ర్యాలీ లు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అయితే వీరి ప్రచారం కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి.కొన్ని గ్రామాలలో పారిశుధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంటుంది.ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం, మైలవరం పట్టణం లోని బాలయోగి నగర్ స్వచ్ఛత కు దూరంగా ఉంది.ఇక్కడి ప్రజలు దోమలతో సహవాసం చేస్తున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. బాలయోగి నగర్ లో లక్షలు వెచ్చించి సిసి రోడ్లు వేశారు.అయితే ఏ ఒక్క సిసి రోడ్డు కి కూడా బెరమ్స్ పోయలేదు.ఇలానే వదిలేస్తే సిసి రోడ్లు నాణ్యత కోల్పోయే ప్రమాదం లేకపోలేదని స్థానికులు అంటున్నారు. డ్రైనేజిలు పూడిపోవడంతో పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. ఈ దత్తమైన పొదలు పాములకు అవసంగా మారే ఆస్కారం ఉందని బాలయోగి నగర్ ప్రజలు అంటున్నారు.

**వారానికి ఒక్కసారే చెత్త సేకరణ :** స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి రోజు తడి చెత్త –పొడి చెత్త సేకరించి గ్రామంలో ఉన్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ కి తరలించా లి.కాని బాలయోగి నగర్ లో వారానికి ఒకసారి మాత్రమే చెత్త సేకరణ జరుగుతుందని నగర్ వాసులు చెబుతున్నారు.చెత్త బండి వారానికి వచ్చేది ఒక్కసారే అయినా అన్ని వీధులకు రావడం లేదని నగర్ వాసులు వాపోతున్నారు. దీంతో సిమెంట్ రోడ్ల పక్కన ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి.ఈ బాలయోగి నగర్ లో సుమారు 150 కుటుంబాల కు పైగా నివాసం ఉంటున్నారు.ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి అస్తవ్యస్తం గా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని, డ్రైనేజీలలో దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, అలాగే వారానికి ఒకసారి కాకుండా కనీసం రెండు రోజులకు ఒకసారి అయినా తడి పొడి చెత్తను సేకరించేలా చర్యలు తీసుకోవాలని మైలవరం పట్టణంలోని బాలయోగి నగర్ ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్తి పంట వేసిన ప్రతి రైతు జులై 24లోపు పంటల బీమా చేయుంచుకోవాలి - ఏడిఏ.మోహన్ రావు



**గుంటూరు,జూలై 21 (వార్తాప్రభ) :** ప్రత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరానికి 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని గుంటూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎన్ మోహన్ రావు అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామంలో వ్యవసాయశాఖ ,వ్యవసాయ సాంకేతిక యజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు పొలంపిలుస్తోంది కార్యక్రమం మరియు పూర్వ అభ్యాసన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాకర్షక బుట్టలు పెట్టిన తర్వాత మూడు రోజులు వరుసగా రోజుకి ఎనిమిది నుంచి పది పురుగులు లింగాకర్షక బుట్టలలో పడినట్లయితే ఎకరానికి ఒక లీటరు వేప నూనెను పిచికారి చేయాలని తెలియజేశారు.తామర పురుగులు మరియు పేను బంక నివారణకు వేప నూనె ఒక లీటర్ నీటికీ 5 మిల్లీ. లీ చొప్పున పిచ్చికారి చేసుకోవాలని. అదేవిధంగా రసం పీల్చే పురుగులు ఎక్కువగా ఉన్న యెడల ఎసిఫేట్ 1.5 గ్రా ఒక లీటర్ నీటికి (లేక) ఎసిటమి ప్రీడ్ 0. 2 గ్రామ్ పర్ లీటర్ వాటర్ పిచ్చికారి చేసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, కరువు, తుఫానులు వంటి కారణాలతో పంట నష్టపోయినప్పుడు రైతులకు ఆర్థిక రక్షణ కల్పించేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయబడుతోందని, ప్రత్తి పంటకు వాతావరణ ఆధారిత పంటల భీమా అమలు చేయబడుతుందని తెలిపారు, ముఖ్యంగా ప్రత్తి పంటకు ఈ జూలై 24వ తారీకులోపు ఎకరానికి రూ 1900/– లు కట్టి భీమా లో చేరవచ్చునని, మినుము, ఎర్ర మిరపకు జూలై 31,వరి పంట కు ఆగస్టు 15 వరకు గడువు ముగుస్తుందనితెలిపారు.ఈ సంవత్సరం వరి,ఎర్రమిరప,మినుము,పత్తి పంటలకు బీమా చేయించుకోవచ్చని రైతులు వరికి 1ఎకరాకు రూ 800, ఎర్ర మిరపకు 1ఎకరాకు రూ 2700 పత్తి పంటకు 1ఎకరాకు రూ1,900 మినుము 1ఎకరాకు రూ 200 లు వంతున రైతులు తాము సాగుచేసిన మొత్తం విస్తీర్ణం కు చెల్లించాలని, పంట బీమా వల్ల ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే అందే ఆర్థిక సహాయం.రైతు కుటుంబానికి ఆర్థిక భరోసాగా ఉండటంతో పాటు, తదుపరి పంట సాగు కొనసాగించేందుకు తోడ్పాటు గా కూడ ఉంటుందని పేర్కొన్నారు. రైతులు చివరి రోజు వరకు వేచి ఉండ కుండా ఈరోజే మీ గ్రామాలలోని రైతు సేవా కేంద్రం (ఆర్.ఎస్. కే) ను సంప్రదించి పంట బీమా నమోదు పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఆత్మ పి.డి జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జీవన ఎరువులను ఎక్కువ వాడటం వాళ్ళ భూసారం పెరుగుతుందని రైతులు వేరుకుళ్ళు, ఎండు తెగుళ్ళ నివారణకు 90 కేజీల పశువుల ఎరువు,10 కేజీల వేప పిండి,రెండు కేజీల,ట్రైకోడార్మా విరిడిని బాగా కలిపి ఒక చెట్టు కింద ఉంచి దానిపై గోనె సంచులను ఉంచి నీటిని దానిపై చిలకరించాలి. ఈ విధంగా ఒక వారం రోజులు చేసిన తర్వాత దానిపై తెల్లని బూజు లాగా వస్తుంది. ఈ విధంగా వచ్చిన తరువాత ప్రధాన పొలం నందు కొంచెం తేమ ఉన్నప్పుడు చిమ్ముకోవాలని ,ఈ విధంగా చేయడం వలన ఎండు తెగులు, వేరు కుళ్ళు తెగుళ్ల నివారించుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి షేక్. సుగుణ బేగం మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో ఎల్ ని నో ప్రభావం రైతుల పై పడకుండా ఆరుతడి పంటలు, మిల్లెట్స్ పంటలు వేసుకోవాలని,వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, నీటి వినియోగ సామర్థ్య పెంపు, రైతులకు సాశీకేతిక సలహాలు అందించే చర్యలను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం చేపట్టడం వలన వాతావరణ ప్రభావానికి తట్టుకునే అవకాశం ఉంటుందని తెలియ జేశారు. అదేవిధంగా పంట పెట్టుబడి ఖర్చు తగ్గించి, రైతు ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు ఆచార్య యన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయడానికి కృషి చేస్తామన్నారు. సంప్రదాయ పంటలతో పాటు అధిక లాభదాయక పంటలు,విలువ ఆధారిత వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు హార్టీ కల్చర్ ఆఫీసర్ సుజాత మిరప పంటలో తీసు కోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు,ఈ కార్యక్రమంలో, ఆదర్శ రైతులు అన్ని గ్రామాల రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఏ.ఈ.ఓ లు , రైతులు పాల్గొన్నారు.

# పోలవరం కాలువ మోటారు నిలిపివేత యత్నం అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

● రైతుల హక్కుల కోసం చివరి వరకు పోరాడతాం: పార్టీ నేతలు



**గన్నవరం,జూలై 21 (వార్తాప్రభ) :** పోలవరం కాలువపై ఏర్పాటు చేసిన మోటారును నిలిపివేయడానికి మంగళవారం పోలవరం అధికారులు రావడంతో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) గన్నవరం మండల పార్టీ అధ్యక్షుడు పడమట సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేచినేని వెంకట సత్యనారాయణ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రామిశెట్టి వెంకటేశ్వరరావు రైతుల తరఫున అధికారులను కలిసి తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోటారును నిలిపివేయనివ్వబోమని అధికారులకు స్పష్టం చేశారు. అనంతరం నాయకులు మండలంలోని కొత్తగూడెం, తెంపల్లి, వీరపనేనిగూడెం గ్రామాల్లో పర్యటించి రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ వల్లభనేని వంశీ రైతుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతారని తెలిపారు. పోలవరం అధికారుల చర్య రైతులకు "నల్ల దినం"గా మారిందని పేర్కొన్న నాయకులు, సాగునీటి హక్కులను కాపాడేందుకు, రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# పెన్నే జీవనాధారం చేసుకుని జీవిస్తున్న లేఖర్ల ఉపాధిని దెబ్బతీయడం హేయమైన చర్య : ఎమ్మెల్సీ ఇజ్రాయేల్



**అమలాపురం,జూలై 21 (వార్తాప్రభ) :** అమలాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజుల సేవలను జి.ఓ. 396 రద్దు చేయాలని రెండవ రోజులుగా దస్తావేజు లేఖర్లు, సహాయకులు, టైపిస్టులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్ సందర్శించి తన మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెన్ను నే జీవనాధారం చేసుకుని జీవిస్తున్న లేఖర్ల ఉపాధిని దెబ్బతీయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ విషయాన్ని మాజీ ముఖ్య మంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.అలాగే దస్తావేజు లేఖర్లకు ఉపాధి భరోసా కల్పించాలని, రిజిస్ట్రేషన్ సేవల ప్రైవేటీకరణను నిలిపివేయాలని ఆయన డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపీ నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస రావు, వంటెద్దు వెంకన్ననాయుడు, సుదా గణపతి లతో పాటుగా అమ లాపురం దస్తావేజు లేఖర్ల సంఘ అధ్యక్షులు జున్నూరి సురేష్, గౌరవ అధ్యక్షులు గుంటు ఫణిప్రసాద్, కార్యదర్శి పందిరి హరి, జాయింట్ సెక్రటరీ పెద్దిరెడ్డి దుర్గేష్,వెదులపల్లి సుబ్బు,గనిశెట్టి బోగిరాజు,బొర్రా బుజ్జి, దేగల రాజా, గోపాలం, సిరిపల్లి మూర్తి, కడలి సత్య నారాయణ, బొమ్మరాజు,పృథ్వి శ్రీను, గుమ్మల నరేష్, బండ్రెడ్డి రాజు, కె.వి. నాగరాజు,యల్లమెల్లి సత్య నారాయణ,కె. మహేష్, లక్ష్మణ్, రాహుల్ తదితర లేఖర్లు,సహాయకులు, టైపిస్టులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన డాక్యుమెంట్ రైటర్స్ పెన్డౌన్



**కృత్తివెన్ను,జూలై 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు ప్రభుత్వం డాక్యుమెంట్ రైటర్ల పొట్ట కొట్టే విధంగా తెచ్చిన జివో 396 నీ వెంటనే రద్దు చేయాలని, దొడ్డిదారిన ప్రైవేటీకరణ ప్రయత్నాలు ప్రభుత్వం విరమించాలని, డాక్యుమెంట్ రైటర్ల లైసెన్స్ పునర్దించాలని, కొత్త గా వచ్చినవారికి లైసెన్సులు మంజూరు చేయాలని, డిమాండ్ చేస్తూ మంగళవారం బంటుమిల్లి సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద రెండో రోజు పెన్ డౌన్ ఆందోళన కార్యక్రమంలో దస్థావేజుల లేఖరులు అసిస్టెంట్లు డిటీ పీ ఆపరేటర్లు పాల్గొన్నారు

**బంటుమిల్లిలో డాక్యుమెంట్ రైటర్లకు సంఘీభావం తెలియజేసిన ఉప్పాల రాము...** జీఓ నం.396ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెడన బంటుమిల్లి సబరిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద డాక్యుమెంట్ రైటర్లు చేపట్టిన పెన్డౌన్ వైసీపీ ఇన్చార్జ్ ఉప్పాల రమేష్ (రాము) మంగళవారం మద్దతు తెలిపారు. జీఓ నం.396తో వేలాది మంది డాక్యుమెంట్ రైటర్ల ఉపాధి ప్రమాదంలో పడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జీఓను ఉపసంహరించుకోవాలని లేకుంటే వారికి వైసీపీ అండగా నిలిచి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్య మిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# జిల్లాలో రెండోసారి షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డు సాధించిన కార్నర్ స్టోన్ కళాశాల

–వరుస విజయాలతో కార్నర్ స్టోన్ కళాశాలపై ప్రశంసల వర్షం



**కైకలూరు,జూలై 21 (వార్తాప్రభ) :** ఇంటర్మీడియట్--2026 పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కైకలూరు కార్నర్ స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు కే. సాఫల్య (ఎంఎల్‌టీ), డి. లలిత (ఎంపీహెచ్‌డబ్ల్యూ) ప్రతిష్ఠాత్మక షైనింగ్ స్టార్--2026 అవార్డుకు ఎంపికై కళాశాలకు మరోసారి గౌరవాన్ని తీసుకొచ్చారు. ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రవీంద్ర భారతి చేతుల మీదుగా విద్యార్థులు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి రూ.20 వేల నగదు బహుమతి, గోల్డ్ మెడల్, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ విజయంతో కార్నర్ స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ జిల్లాలో వరుసగా రెండోసారి షైనింగ్ స్టార్ ప్రతిభా అవార్డును అందుకున్న కళాశాలగా ప్రత్యేక గుర్తింపు పొందింది. వరుస విజయాలతో కళాశాల విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించిందని విద్యావర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బోడసింగి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, వరుసగా రెండోసారి జిల్లాస్థాయి ప్రతిభా అవార్డు దక్కడం కళాశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మరింత మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు విజేత విద్యార్థులను, కళాశాల యాజమాన్యాన్ని అభినందిస్తూ వారి భవిష్యత్తు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల ఘన విజయంపై కలిదిండి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యానికి ప్రశంసలు

● షైనింగ్ స్టార్స్--2026 అవార్డుతో కలిదిండి విద్యార్థులకు ఘన సత్కారం



**కలిదిండి,జూలై 21 (వార్తాప్రభ) :** ఎస్సెస్సీ--2026 పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కలిదిండి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు మహిజాబీన్ మరియు పి. సంజనాలకు ప్రతిష్ఠాత్మక షైనింగ్ స్టార్స్--2026 అవార్డును ప్రదానం చేశారు. ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వీ, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రవీంద్ర భారతి చేతుల మీదుగా విద్యార్థులు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి రూ.20 వేల నగదు బహుమతి, గోల్డ్ మెడల్ మరియు జ్ఞాపిక (మెమెంటో) అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలిదిండి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ సానా వెంకటరామారావు, మీనా సరస్వతి, ప్రిన్సిపల్ కే.జే. పాండురంగారావు మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు విజేత విద్యార్థులను అభినందించి, వారి ఉన్నత భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

# రోటరీ క్లబ్ శాశ్వత భవన నిర్మాణం కొరకు రెండు లక్షల విరాళం ఇచ్చిన జాస్తి..



**గుడివాడ,జూలై 21 (వార్తాప్రభ) :** పట్టణ ప్రముఖ ఈవెంట్, కేటరింగ్ యజమాని జాస్తి ఉమామహేశ్వరరావు జన్మదిన వేడుకలు గౌతమి స్కూల్ సమీపంలోని ఆయన స్వగృహంలో ఘనంగా జరిగాయి. గుడివాడ రోటరీ క్లబ్ నాయకులు, సభ్యులు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా మరో సభ్యుడు వీ డీ ఎస్ శంకర్ పుట్టినరోజు వేడుక కూడా జరిగింది. ఈ సందర్భంగా జాస్తి ఉమామహేశ్వరరావు రోటరీ భవన నిర్మాణం కోసం రెండు లక్షల రూపాయలు విరాళాన్ని క్లబ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్నే ని బాబు శ్రీకర్, నూతన సభ్యులు కోగంటి ఆంజనేయులు, తుమ్మల గోపీచంద్, పూర్వ అధ్యక్షులు సిహెచ్ సూర్యచంద్రరావు, బలుసు శంకర్రావు, పొన్నూరు రామకృష్ణ, సనిశెట్టి వెంకట చిన సుబ్బారావు, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు గుళ్లపల్లి కిరణ్ బాబు, గండు నరేష్, కొల్లి శ్రీనివాస్, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు పలువురు నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రివెంటివ్ హెల్త్‌కేర్ పై అవగాహనకు "స్టార్ హెల్త్" మెగా హెల్త్ క్యాంప్‌లు

**విజయవాడ,జూలై 21 (వార్తాప్రభ) :** ప్రజల్లో ముందస్తు ఆరోగ్య సంరక్షణ (ప్రివెంటివ్ హెల్త్‌కేర్)పై అవగాహన పెంపొందించేందుకు స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మెగా హెల్త్ క్యాంప్‌లను నిర్వహిస్తోంది. సంస్థ 20 ఏళ్ల సేవలను పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం, సకాలంలో వైద్య సలహాలు పొందడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం నగరాల్లో ఇప్పటివరకు 5 వేల మందికి పైగా ఈ హెల్త్ క్యాంప్‌ల ద్వారా లబ్ధి పొందినట్లు సంస్థ తెలిపింది. స్టార్ హెల్త్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో నిర్వహిస్తున్న ఈ శిబిరాల్లో బీఎంఐ, మధుమేహం, రక్తపోటు పరీక్షలతో పాటు ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్, కంటి, దంత వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. మెడికవర్, యశోద, కిమ్స్, శ్రీకర, మ్యాక్స్ విజన్, క్లోవ్ డెంటల్ తదితర ప్రముఖ వైద్య సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యాయి. ఈ సందర్భంగా స్టార్ హెల్త్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ కేబీబీ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు. అలాగే 'స్టార్ హెల్త్ కస్టమర్ యాప్' ద్వారా ఉచిత 24/7 వర్చువల్ డాక్టర్ సంప్రదింపుల సౌకర్యం కూడా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధులతో నిర్వహిస్తున్న 'ఆరోగ్య సేవ కేంద్ర' (ఏఎస్‌కే) క్లినిక్‌ల ద్వారా పేదలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలకు చెక్.

. పార్టీ బలోపేతంపై కాంగ్రెస్ నాయకుల ఏకాభిప్రాయం.



కీసర, నాగారం, జూలై 21:(వార్తా ప్రభ)నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని రోజులుగా నెలకొన్న అంతర్గత విభేదాలకు తెరపడింది. ఈ సందర్భంగా నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భొమ్మయ్య యాదవ్, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి నివాసానికి విచ్చేసి, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు ఈసమావేశంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల ఐక్యత, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో జరిగిన చిన్నచిన్న విభేదాలు, అపార్థాలను పక్కనబెట్టి, ఇకపై ఎలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా అందరం కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వ్యక్తిగత భేదాభిప్రాయాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి నాగారం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తామని నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ సర్పంచ్ గుదూరు గౌడ్, మాజీ కౌన్సిలర్ హరిబాబు, సతీష్ గౌడ్, నల్లోల కుమార్, గనపురం కొండల్ రెడ్డి, దాసం నర్సింహారావు, బాలూ యాదవ్, సన్ని యాదవ్, ప్రవీణ్ యాదవ్, కె.రవి, పంగా సంతోష్, బాస రవి, మాజీ ఉపసర్పంచ్ మైపాల్ రెడ్డి, సోం రెడ్డి, శ్రీశైలం గౌడ్, ఓంప్రకాశ్ గౌడ్, గండి శ్రీధర్ గౌడ్, పొట్ట పరమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు- బొమ్మనపల్లి మార్గంలో ట్రాఫిక్ డైవర్షన్ ఎత్తివేత

నేడు ఉదయం నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి

డీఎస్పీ ఆదినారాయణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) డీఎస్పీ కార్యాలయం, కొత్తగూడెం.ఇల్లందు క్రాస్ నుండి బొమ్మనపల్లి క్రాస్ మధ్యలోని లోతువాగు గ్రామం వద్ద జాతీయ రహదారి (న్ హెచ్ - 930గ్రా)పై ఉన్న ఓవర్ బ్రిడ్జికి చేపట్టిన మరమ్మతు పనులు పూర్తయ్యాయని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు ఈ నేపథ్యంలో అమలులో ఉన్న ట్రాఫిక్ డైవర్షన్ ఆంక్షలను నేడు ఉదయం 08:00 గంటల నుండి ఎత్తివేస్తున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. ఉదయం నుంచి వాహనాలు యథావిధిగా ఓవర్ బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, సూచిక బోర్డులు మరియు ట్రాఫిక్ పోలీసుల సూచనలను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సహకారంతో మరమ్మతు పనులు సజావుగా పూర్తయ్యాయని, భవిష్యత్తులో కూడా ట్రాఫిక్ నిర్వహణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా మరమత్తు పనులను పూర్తి చేయడంపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంబంధిత అధికారులను, ఇంజినీరింగ్ సిబ్బందిని మరియు పోలీసు అధికారులను అభినందించారని ఆయన అన్నారు

# నిరుపేదలకు అపర్ణ హస్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి

2.50 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,జూలై 21 (వార్తాప్రభ):మియాపూర్ డివిజన్ న్యూ కాలనీకి చెందిన నాగభూషణ రావు వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2.50 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన ఎల్ఓసీ పత్రాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఆపన్నహస్తంగా నిలుస్తోందని ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు.

# జవహర్ నగర్ లో కార్పెంటర్ అదృశ్యం.

పిఎస్ లో ఫిర్యాదు చేసిన తండ్రి.



జవహర్ నగర్, జులై 21: (వార్తా ప్రభ) కార్పెంటర్ అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం సాయి కుమార్ (25) గత కొద్ది కాలంగా బాలాజీ నగర్ లో తల్లిదండ్రులతో కలిసి నివాసముంటున్నాడు. గత కొద్ది కాలంగా సాయికుమార్ కార్పెంటర్ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం నాలుగున్నర గంటలకు కార్పెంటర్ పని ఉందని చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లి ఆ తర్వాత తన సోదరికి ఫోన్ చేసి బంధువులు మందలించడంతో మనసు చెలించిపోయి చనిపోతున్నా అని చెప్పి తన ఫోను స్విచ్ ఆఫ్ చేశాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు అతని గురించి చుట్టుపక్కల వెతికిన తెలిసిన వారి వద్ద వెతికిన అతని సమాచారం లభించలేదు. ఈ మేరకు సాయికుమార్ తండ్రి సోమనారాయణ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను వెంటనే ఎత్తివేయాలి.

● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, వి.ఎస్. బోస్ ● 11వ రోజుకు చేరిన డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ పాదయాత్ర



జవహర్ నగర్, జూలై 21:(వార్తా ప్రభ) జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, ప్రజారోగ్యాన్ని తీవ్ర ప్రమాదంలోకి నెడుతున్న ఈ డంపింగ్ యార్డ్‌ను ప్రభుత్వం తక్షణమే ఎత్తివేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.ఎస్. బోస్ డిమాండ్ చేశారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలు మంగళవారంతో 11వ రోజుకు చేరుకున్నాయి.సిపిఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షతన జ్యోతి కాలనీ, సిపిఐ కాలనీ, బజరంగ్ కాలనీల్లో ఈ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వి.ఎస్. బోస్ మాట్లాడుతూ.. గత 25 ఏళ్లుగా జవహర్ నగర్ ప్రజలు డంపింగ్ యార్డ్ ఎప్పుడు ఎత్తివేస్తారా అని నిరీక్షిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నో వినతిపత్రాలు సమర్పించినా, నిరసనలు తెలిపినా, ప్రజాప్రతినిధులను కలిసినా సమస్య పరిష్కారం కాకపోవడం విచారకరమన్నారు.ఈ డంపింగ్ యార్డ్ వల్ల తాగునీరు విషపూరితంగా మారిందని, గాలి కలుషితమై ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారని మండిపడ్డారు. ఇది ఒక పెద్ద పర్యావరణ విపత్తుగా మారిందని, తాత్కాలిక చర్యలతో కాలయాపన చేసే సమయం దాటిపోయిందని స్పష్టం చేశారు. స్థానిక ప్రజల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని, చట్టాలు, నిబంధనల ప్రకారం డంపింగ్ యార్డ్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ సలహాదారు ఆర్. నరసింహ గౌడ్, ఎక్స్ ఉప సర్పంచ్, చైర్మన్ షేక్ షావలి, కో-కన్వీనర్లు తోటపల్లి శంకర్ (ఎక్స్ ఎంపీటీసీ), శివ బాబు (ఐఎఫ్టీయూ), బహుజన సత్తా బండకింది సింగరయ్య గౌడ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహులు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కసర్ల నాగరాజు, సిపిఎం నాయకులు నాగేష్, అంబాల ఎల్లయ్య, షేక్ అజిత్, పేరిక సునీత, ఫాతిమా, సిపిఐ నాయకులు వి. స్వరూప, రవి నాయక్, వెంకటరమణ, భాస్కర్ రావు, వెంకట్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవతో శిఖరాగ్రానికి.. డాక్టర్ కీర్తన యాదవ్‌కు జాతీయ గౌరవం

భారత వైద్యుల సంఘం జాతీయ సామాజిక సేవా పురస్కారం అందుకున్న తెలంగాణ యువ వైద్యురాలు




కూకట్ పల్లి,జూలై21(వార్తా ప్రభ): వైద్య సేవలను ప్రజాసేవతో మేళవించి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన తెలంగాణ యువ వైద్యురాలు డాక్టర్ ఎన్. కీర్తన యాదవ్ ప్రతిష్ఠాత్మక భారత వైద్యుల సంఘం (ఐఎంఏ) జాతీయ సామాజిక సేవా పురస్కారం అందుకొని రాష్ట్రానికి అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చారు. చిన్న వయసులోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ పురస్కారాన్ని అందుకోవడం ఆమె సేవలకు లభించిన విశిష్ట గౌరవంగా నిలిచింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది నామినేషన్లను పరిశీలించిన అనంతరం, సామాజిక సేవలో విశేష కృషి చేసిన కేవలం 25 మంది వైద్యులను మాత్రమే ఈ జాతీయ పురస్కారానికి ఎంపిక చేశారు. ప్రతి రాష్ట్రం నుంచి ఒక్కో వైద్యుడికి మాత్రమే అవకాశం లభించగా, తెలంగాణ నుంచి డాక్టర్ కీర్తన యాదవ్ ఎంపిక కావడం రాష్ట్ర వైద్య రంగానికి గర్వకారణంగా నిలిచింది.న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరిగిన జాతీయ పురస్కార ప్రదానోత్సవంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా ఆమె ఈ గౌరవాన్ని అందుకున్నారు. దేశ నలుమూలల నుంచి ఎంపికైన ప్రముఖ వైద్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన యాదవ్ సేవలను భారత వైద్యుల సంఘం ప్రత్యేకంగా ప్రశంసించింది. ప్రస్తుతం ఉస్మానియా వైద్య కళాశాలలో మత్తుమందు వైద్య విభాగం (అనస్థీషియాలజీ)లో సహాయ ఆచార్యురాలిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కీర్తన యాదవ్, మరోవైపు డాక్టర్ నారి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకురాలిగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. ఉచిత వైద్య శిబిరాలు, ప్రాణరక్షణకు ఉపయోగపడే గుండె-శ్వాస పునరుద్ధరణ (సీపీఆర్) శిక్షణ, మహిళల ఆరోగ్య పరిరక్షణ, యువతలో ఆరోగ్య చైతన్యం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య సహాయం వంటి కార్యక్రమాల ద్వారా వేలాది మందికి చేరువయ్యారు. వైద్య సేవను ఆసుపత్రి గోడలకే పరిమితం చేయకుండా, సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ కీర్తన యాదవ్‌కు ఈ జాతీయ పురస్కారం దక్కడం ఆమె సేవలకు దేశస్థాయిలో లభించిన గుర్తింపుగా వైద్య రంగ ప్రముఖులు పేర్కొంటున్నారు.వైద్య వృత్తిలో నిబద్ధత, సామాజిక సేవలో అంకితభావం, ప్రజల పట్ల బాధ్యత కలిసివస్తే ఎంతటి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చో డాక్టర్ కీర్తన యాదవ్ మరోసారి నిరూపించారు. ఆమె సాధించిన ఈ గౌరవం తెలంగాణకే కాకుండా యువ వైద్యులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని వైద్య, సామాజిక వర్గాలు అభినందిస్తున్నాయి.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం!!

● పారదర్శక ఓటరు జాబితాయే లక్ష్యం ● అర్హులందరికీ ఓటు హక్కు లభించాలి ● ఒక్క అర్హులైన ఓటరూ మిస్సవ్వొద్దు ● ఓటర్ల వద్దకే బిఎల్ఎలు వెళ్లాలి ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 21 (వార్తాప్రభ):గోదావరిఖనిలోని రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమ విజయవంత నిర్వహణపై నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అధ్యక్షతన, కార్పొరేటర్లు, బిఎల్ఏలు, డివిజన్ ఇన్‌చార్జ్‌లతో ఒక సుదీర్ఘ సమీక్ష సమావేశం ఎంతో కోలాహలంగా జరిగింది. ఈ ముఖ్యమైన కార్యక్రమంలో ప్రసంగించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి బిఎల్ఏ తమ పరిధిలోని ఓటర్ల వివరాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న ప్రతి ఓటరు ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారో పక్కాగా తెలుసుకుని, వారి గడప తొక్కి ప్రత్యక్షంగా కలవడం ద్వారానే ఎస్ఐఆర్ ప్రక్రియలో పేర్ల నమోదును వేగవంతం చేయవచ్చని దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి పౌరుడి పేరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏ ఒక్క అర్హత కలిగిన పౌరుడు కూడా ఓటరుగా నమోదు కాకుండా మిగిలిపోకూడదని, అందుకోసం క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధతో శ్రమించాలని నాయకులకు గట్టిగా సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేదా ఇబ్బందులు కలగకుండా చూసేందుకు బిఎల్ఏలు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు ఒకరికొకరు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా నాయకులు నిరంతరం ప్రజల్లో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలోనూ, నమోదు ప్రక్రియను విజయవంతం చేయడంలోనూ ప్రజాప్రతినిధుల పాత్ర చాలా కీలకమైనదని చెప్పారు. నగర సమగ్ర అభివృద్ధికి, పారదర్శకమైన ప్రజాస్వామ్య ప్రక్రియకు ఓటరు జాబితా రూపకల్పనే పునాది అని ఆయన ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతీ వార్డులోనూ నమోదు కార్యక్రమం పండుగలా సాగాలని, ప్రజల నుంచి పూర్తి సహకారం తీసుకుంటూ ముందుకు వెళ్లాలని వివరించారు. ఎప్పటికప్పుడు జాబితాలను సరిచూసుకుంటూ, తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి స్థానిక నాయకత్వం శ్రమించాలని పిలుపునిచ్చారు. ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సమీక్షా సమావేశంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ లతో పాటు పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, బిఎల్ఏలు, ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# బూత్‌లను మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

బీజేపీ కేంద్ర బృందం సభ్యులు సతీష్ యాదవ్, వెంకట్ రావు



మల్కాజిగిరి :జులై 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కాకతీయనగర్ (187వ డివిజన్)లో బూత్‌ల బలోపేతం కార్యక్రమంలో భాగంగా బీజేపీ కేంద్ర బృందం సభ్యులు సతీష్ యాదవ్, వెంకట్ రావు మంగళవారం 171, 242 బూత్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా బూత్‌ల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఆర్. ఎం రమేష్ నుంచి క్రియాశీల సభ్యుల జాబితాను స్వీకరించి, బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణం, సభ్యుల

## వార్తా ప్రభ హైదరాబాద్

# రాష్ట్ర ఆర్యవైశ్య రాజకీయ కమిటీ కార్యదర్శిగా చిట్లూరి కిషోర్, ఉపాధ్యక్షులుగా వేముల, లక్ష్మణరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్, కొత్తగూడెం కార్పొరేషన్ 22 డివిజన్ ఆర్యవైశ్య ముద్దు బిడ్డలు ఆర్యవైశ్య రాజకీయ కమిటీ కార్యదర్శులుగా చిట్లూరి కిషోర్ ఉపాధ్యక్షులుగా వేముల లక్ష్మణరావు నియమితులయ్యారు ఈ సందర్భంగా వారికి నియామక పత్రాన్ని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ అందజేశారు అనంతరం చిట్లూరి కిషోర్ మాట్లాడుతూ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన బాధ్యతను ఆర్యవైశ్య కులాని అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని అన్ని కులాల మాదిరిగానే ఆర్యవైశ్యుల్లోనూ పేదలున్నారని, అటువంటి వారిని గుర్తించి ఆర్థికంగా అభివృద్ధే చెందేలా కృషి చేస్తానని అన్నారు ఈ పదవి రావడానికి కృషి చేసినటువంటి జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ కృతజ్ఞతలు తెలిపారు

# రామగుండంలో హామీలు ఏమైనట్లు!!

● ముందు నీ నియోజకవర్గం చక్కదిద్దు
● 6గ్యారెంటీలు.. 420 మోసాలపై మాట్లాడు
● బూడిద దందాపై నోరు విప్పండి ● ఇళ్ల కూల్చివేతలపై సమాధానం చెప్పు ● కేటీఆర్‌పై విమర్శలా? విడ్డూరంగా ఉంది ● బి.ఆర్.ఎస్. నాయకులు కౌశిక హరి



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 21 (వార్తాప్రభ):రామగుండం నియోజకవర్గ ప్రజలను తీవ్ర సమస్యల్లో ముంచెత్తి, ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన నాయకులు రాష్ట్ర రాజకీయాల గురించి, బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకుడు కేటీఆర్ గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని బి.ఆర్.ఎస్. నాయకులు కౌశిక హరి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానికంగా తాగునీరు, సాగునీరు అందక రైతులు, ప్రజలు అల్లాడుతుంటే, స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైన ఈ ప్రభుత్వం, రామగుండంలో యథేచ్ఛగా సాగుతున్న బూడిద దందా, నిరుపేదల ఇళ్ల కూల్చివేతలపై ఎందుకు నోరు విప్పడం లేదని ఆయన నిలదీశారు. స్థానిక ప్రజల కన్నీళ్లను పట్టించుకోకుండా, స్వార్థ రాజకీయాల కోసం ఇతర నాయకులపై బురద చల్లడం మానాలని హెచ్చరించిన ఆయన, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్ల పెంపు లేదు, మహిళలకు నెలకు 2,500రూ ఇచ్చే దిక్కు లేదు, నిరుద్యోగ భృతి జాడే లేదని, మోసపూరిత మాటలతో కాలం వెళ్లదీస్తున్న ఈ పాలకులకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ముందు రామగుండం నియోజకవర్గాన్ని చక్కదిద్ది, ప్రజా సమస్యలను పరిష్కరించిన తర్వాతే రాష్ట్ర రాజకీయాల గురించి మాట్లాడాలని, మాటల మూటలు కాకుండా చేతల్లో అభివృద్ధిని చూపించాలని కౌశిక హరి డిమాండ్ చేశారు.

# జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యం.

పిఎస్ లో ఫిర్యాదు చేసిన సోదరి.



జవహర్ నగర్, జులై 21: (వార్తా ప్రభ)గృహిణి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జేజే నగర్ యాప్రాల్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదులు తెలిపిన వివరాల ప్రకారం యాప్రాల్ జేజే నగర్ ప్రాంతానికి చెందిన శ్రావణి(28) భర్త సుమంత్ తో కలిసి యాప్రాల్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఈనెల 16వ తేదీన సుమంత్ తన భార్యతో గొడవ పెట్టుకుని సొంత ఊరికి వెళ్ళిపోయాడు ఈనెల 19వ తేదీన ఉదయం 9 గంటలకు శ్రావణి నివాసం ఉంటున్న ఇంటికి శ్రావణి చెల్లెలు అనూష వెళ్లి చూడగా తన అక్క శ్రావణి ఇద్దరు పిల్లలు అవినాష్ యశ్వంత్ లు ఇంట్లో కనిపించలేదు. ఈ మేరకు సోదరి అనూష అక్క శ్రావణి పిల్లలు అవినాష్ యశ్వవంతుల గూర్చి చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా బంధువుల ఇంట్లో వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు అనూష జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.